SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం ✻✻✻ విజయవాడ మంగళవారం 12-10-1971 Regd. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 58 సంచిక 188 6 పుటలు 15 పైసలు

3003628

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

STATE INFORMATION CENTRE ANDHRA PRADESH HYDERABAD.

ఆంధ్రపత్రికి చందా వివరాలు
(అడివరస్సు సంచికతో సహా)

	విడివిడి ద్వారా రూ. పై.	సమ్మె ద్వారా రూ. పై.
సంవత్సర చందా	54-60	63-00
అర్ధ సంవత్సరం	27-30	31-50
3 మాసములు	13-65	15-75
నెల చందా	4-62	5-25

మేనేజరు.

దుర్భిక్ష పరిస్థితుల సమీక్షకు జిల్లా కలక్టర్ల సమావేశాలు

హైదరాబాద్‌లో 19,20 తేదీల్లో ఏర్పాటు: మంత్రి శ్రీ అచ్యుతరెడ్డి ప్రకటన

రాష్ట్రంలోని దుర్భిక్ష పరిస్థితులను గురించి చర్చించి, అమలుజరపదగు సహాయ కార్యక్రమాలను నిర్ణయించడానికిగాను ఈ నెల 19-20 తేదీలలో హైదరాబాదులో జిల్లా కలక్టర్ల సమావేశాన్ని రెవిన్యూ మంత్రి శ్రీ కె. అచ్యుతరెడ్డి ఏర్పాటు చేశారు.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, అక్టోబరు 11 :

శ్రీ అచ్యుతరెడ్డి, సిమ్లా ఎ. ఐ. సి. సి. సభలకు హాజరై న్యూఢిల్లీ నుంచి నేడిచ్చటికి తిరిగివచ్చిన వెంటనే విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని దుర్భిక్ష పరిస్థితులను గురించి రెవెన్యూ బోర్డు సభ్యులతో వివరంగా చర్చలు జరిపామన్నారు.

తెలంగాణాలోని పంటల పరిస్థితిని గురించి ఆయా జిల్లాల కలెక్టర్లతో ఈ నెల 19న చర్చించనున్నామన్నారు. అలాగే 20వ తేదీన జరిగే ఆంధ్ర ప్రాంతం జిల్లా కలెక్టర్ల సమావేశంలో పాల్గొనగలమని అన్నారు.

దుర్భిక్ష ప్రాంతాలలో అమలు జరిగే సహాయక కార్యక్రమాలు శాశ్వతమైన సహాయం ఇచ్చేవిగా ఉండాలని, వైనర్ ఇరిగేషన్‌లు, విల్లు కాల్వల త్రవ్వకం వగైరాలకు అధిక ప్రాధాన్యమివ్వడం జరుగుతుందని కూడా శ్రీ అచ్యుతరెడ్డి చెప్పారు.

చౌక డిపోలను గురించి ప్రస్తావిస్తూ ఇప్పుడున్నవానిని ఈ నెల 15వరకు కొనసాగిస్తారని, ఆ తరువాత వీని సంఖ్యను పెంచగలరని అన్నారు. వచ్చే మేనెల వరకు ఈ డిపోలు ఉండగలవని, వాని ద్వారా బియ్యం సప్లయిలు పెరగగలవని కూడా వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌కు జొన్నల సప్లయిని గురించి రాజస్థాన్, మధ్యప్రదేశ్ మంత్రులతో సిమ్లాలో తాను చర్చలు జరిపామన్నారు. త్వరలోనే రాజస్థాన్ నుంచి అయిదు లక్షల టన్నుల జొన్నలు రాగలవని నూచించారు.

—:o:—

నిక్సన్‌కు పాక్ అధ్యక్షుని వర్తమానం?

న్యూఢిల్లీ, అక్టోబరు 11 : పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ యాహ్యాఖాన్, అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్‌కు ఒక వర్తమానం పంపినట్టు పాక్ రేడియో నేడు ప్రకటించింది.

అక్షరాజ్యసమితిలోని పాక్ ప్రతినిధి వర్గం సభ్యులకు సమితి కార్యకలాపాలను పరిశీలించే పాక్ రేడియో ప్రతినిధితో మాట్లాడుతూ తాను యాహ్యాఖాన్ వర్తమానాన్ని గతగురువారం నాడు వాషింగ్టన్‌లో నిక్సన్ ఆప్తులపాదారు డాక్టర్ హెన్రీ కిస్సింజరుకు అందజేసినట్టు వెల్లడించారు. అయితే ఆ వర్తమానంలోని వివరాలు బయట పెట్టడానికి నిరాకరించారు.

మాస్కోలో అలీ స్వదేశ ప్రయాణం

మాస్కో, అక్టోబరు 11: అన్య రాజ్యాల ఎంబసీల ప్రతినిధి వర్గం వారు [illegible] అలీ, స్వదేశానికి వెడుతూ మాస్కోలో మీదుగా లండన్‌కు [illegible] పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

శ్రీ ముహమ్మద్ అలీ స్వదేశానికి బయలు దేరడానికి ముందు విలేకరులతో మాట్లాడుతూ పాకిస్తాన్ డెమొక్రాటిక్ పార్టీ అధ్యక్షుని నీలవు మీద రాజకీయమైన సమాలోచనలకుగాను తాను వెడుతున్నట్టు తెలిపారు.

ఈ నెలాఖరుకు న్యూయార్క్‌కు రావడానికి ముందు అధ్యక్షుడు యాహ్యాఖాన్‌తో కూడా సమాలోచనలు జరుపగలమనారు.

బియ్యం సప్లయికి మే నెల వరకు చౌక డిపోలు ఉంటాయని వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, అక్టోబరు 11 :

రాష్ట్రంలో బియ్యం సప్లయికి మే నెల వరకు చౌక డిపోలు ఉంటాయని సివిల్ సప్లయీస్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీ ఎ. సుభాన్ ప్రకటించారు. ఈ నెల 15 వరకు కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు ఆయన తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో ముస్లిం జనాభా బట్టి ముగ్గురు ముస్లిం మంత్రులు ఉండడం న్యాయం అని వారు పేర్కొన్నారు.

ఎ. ఐ. సి. సి. అధ్యక్షునికి కేంద్ర ప్రణాళికా మంత్రి, కేంద్ర వ్యవసాయ మంత్రి, కేంద్ర ఆరోగ్య శాఖామంత్రులకు ఈ టెలిగ్రాం ప్రతులు పంపబడ్డాయి.

రాష్ట్రానికి ముగ్గురు ముస్లిం మంత్రులు

ప్రధానికి ముసిం యువజన నాయకుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, అక్టోబరు 11—

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో యిప్పుడున్నట్లు ఒక్కరుగాక ముగ్గురు ముస్లిం మంత్రులు ఉండాలని కోరుతూ, ముస్లిం యువజన సంస్థ అధ్యక్షుడు శ్రీ మజహరుద్దీన్, ఇమ్ యత్-ఉల్-ఉలేమా ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. సుభాన్, ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ షంషుద్దీన్, వాక్స్‌కవున్నిల్ కార్యదర్శి శ్రీ ఎ. కరీం, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి ఒక తంతి పంపారు.

ఆంధ్రప్రదేశ్‌లో ముస్లిం జనాభా బట్టి ముగ్గురు ముస్లిం మంత్రులు ఉండడం న్యాయం అని వారు పేర్కొన్నారు.

మద్రాసు గరిష్ట కమతాల చట్టం

చెల్లగలదని సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, అక్టోబరు 11 : ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్. ఎం. సిక్రీ అధ్యక్షతను ఏడుగురు జడ్జీలతో ప్రత్యేకంగా ఏర్పాటయిన సుప్రీంకోర్టు ధర్మాసనం, మద్రాసు భూసంస్కరణం చట్టం (1961) రాజ్యాంగబద్ధమైనదని తీర్పు చెప్పారు.

ఈ చట్టం ప్రకారం ప్రతి కుటుంబానికి 30 స్టాండర్డు ఎకరాల భూపరిమితి గరిష్టంగా ఉండవచ్చు. ఈ చట్టం రాజ్యాంగబద్ధమైనదని మద్రాసు హైకోర్టు తీర్పుపై కొంతమంది తెల్పిన అప్పీలును సుప్రీంకోర్టువారు త్రోసి పేశారు.

—:o:—

మద్రాసు, అక్టోబరు 11: తోంగా రాజు—రాణి భారత్‌లో పది రోజుల పర్యటనను ముగించుకుని స్వదేశానికి వెడుతూ ఇక్కడకు వచ్చి, సింగపూరుకు విమానంమీద వెళ్లారు.

రాష్ట్ర ప్రణాళికలో నీటిపారుదల, విద్యుచ్ఛక్తిల ప్రాధాన్యం పెంపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 11 : 1971 – 72 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ ప్రణాళికలో నీటిపారుదల, విద్యుచ్ఛక్తి రంగాలకు అధిక ప్రాధాన్యమివ్వడం జరిగింది.

నాగార్జునసాగర్ నిమిత్తం 10.62 కోట్ల రూపాయలు, పోచంపాడు ప్రాజెక్టు నిమిత్తం 9.32 కోట్ల రూపాయలు ప్రణాళికలో కేటాయించడం జరిగిందని, అధికార వర్గాలవారు తెలిపారు.

నిగిలిన పెద్ద, మధ్య తరహా నీటిపారుదల పథకాలకు మొత్తం కేటాయింపు 1970 – 71లో 5.39 కోట్ల రూపాయలు కాగా దానిని 1971 –72లో 7.28 కోట్ల రూపాయలకు పెంచడం జరిగిందని, వారు చెప్పారు.

వీటిలో పంటధారకు కోటి రూపాయలు, తుంగభద్ర ప్రాజెక్టు హైలెవల్ కాలువ రెండవ దశకు 2 కోట్ల రూపాయలు, జట్రిగడ్డ ప్రాజెక్టుకు 25 లక్షల రూపాయలు, పులిచింతల పథకానికి 25 లక్షల రూపాయలు ఉక్కచెట్టు గాలి ప్రాజెక్టుకు 30 లక్షల రూపాయలు కేటాయించబడ్డాయి.

విద్యుచ్ఛక్తి కేటాయింపు 1970 – 71లో 36.52 కోట్ల రూపాయలు కాగా, 1971 –72లో 42.11 కోట్ల రూపాయలకు దాన్ని పెంచడం జరిగింది. శ్రీశైలం ప్రాజెక్టు కోసం 4.20 కోట్ల రూపాయలు, బలిమెల డామ్ కోసం రెండు కోట్ల రూపాయలు, గ్రామీణ విద్యుద్దీకరణకు 11.21 కోట్ల రూపాయలు కేటాయించబడ్డాయి.

—:o:—

కొచ్చిన్, అక్టోబర్ 11 : కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమేనన్ ఢిల్లీలో జరుగనున్న ముఖ్యమంత్రుల సభలో పాల్గొనడానికి నేడిచ్చట నుండి బయలుదేరి వెళ్లారు.

కొత్త కాంగ్రెస్‌కు పూర్వపు టి.పి.ఎస్. ఎం.పి. శ్రీ ఎస్. బి. గిరి రాజీనామా

ప్రత్యేక తెలంగాణా వాదాన్ని బలపరిచే వారందరూ ఇదే చర్య గైకొనాలని విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబరు 11: తెలంగాణా ప్రజాసమితి టికెట్‌పై లోక్‌సభకు ఎన్నికయిన కొత్త కాంగ్రెస్ సభ్యులలో మరో సభ్యుడు శ్రీ ఎస్. బి. గిరి, కొత్త కాంగ్రెస్‌కు రాజీనామా ఇచ్చినట్లు నేడు ప్రకటించారు.

తెలంగాణాపై షట్పూత్ర పథకాన్ని ప్రధాని ఆమోదించారని గాని, కొత్త కాంగ్రెస్‌లో చేరడానికి ముందు షరతుగా ఈ పథకం అమలు జరగాలని కోరవలసిన అవసరం లేదని గాని టి. పి. ఎస్. కార్యవర్గానికి గాని, సర్వసభ్య సమావేశానికి గాని ఎన్నడూ తాను చెప్పలేదని పూర్వపు ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి నిన్న ఢిల్లీలో చేసిన ప్రకటన దురదృష్టకరమని శ్రీ గిరి చర్య తీసుకున్నారు.

డాక్టర్ చెనారెడ్డి ప్రకటనను చదివిన తరువాత కొత్తకాంగ్రెస్‌తో టి. పి. ఎస్. విలీనం లక్ష్యం నమ్ము అయిందని తాను భావించినందువల్ల కొత్త కాంగ్రెస్‌కు తాను రాజీనామా ఇస్తున్నానని శ్రీ గిరి పేర్కొన్నారు.

ప్రత్యేక తెలంగాణా వాదాన్ని బలపరిచే కొత్త కాంగ్రెస్ ఎం. పి. లు, ఎం.ఎల్.ఎలు అందరూ కూడా ఈ విధంగానే చేసి తెలంగాణా ప్రజలకు అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలు ప్రత్యేక తెలంగాణాకు అనుకూలంగా తీర్పు ఇచ్చినందువల్ల ప్రత్యేక తెలంగాణా వాదాని బలపరచవలసిందిగా ప్రజాస్వామ్య శక్తులకు పార్లమెంటు సభ్యులకు కూడా ప్రధానికి నివేదించడం జరిగిందని, అన్ని చర్యలు కున్నామని తాము ఎక్కడా చెప్పలేదని మాత్రమే ప్రధాని అన్నారని, రెవిన్యూమంత్రి చెప్పారు. మూడు విషయాలలో కేంద్ర ప్రభుత్వం త్వరలోచర్యగైకొనవచ్చునని ఆయనేఅన్నారు.

తెలంగాణా ప్రజల కోరికను అనుసరించి తెలంగాణా ప్రజలకు నాయకత్వం రావడం ప్రజలకు తృప్తి కలిగించాలని కేంద్ర నాయకుల అభిప్రాయంగా వున్నదని శ్రీ అచ్యుతరెడ్డి చెప్పారు. తెలంగాణాకు ప్రత్యేక కాంగ్రెస్ పార్టీ అవసరాలు అంతగా కనిపించడం లేదని, అయినప్పటికీ అభ్యర్థుల నిర్ణయంలో కాంగ్రెస్ సంఘంలో తెలంగాణా ప్రాంతీయ సంఘానికి పూర్తి స్వేచ్ఛ వుండే సూచనలున్నాయని ఆయన పేర్కొన్నారు.

సిమ్లా సభలను గురించి ప్రస్తావిస్తూ, కేంద్ర ఎన్నికల సంఘం సభ్యుల ఎన్నికపై అందరి దృష్టి కేంద్రీకరించబడిందని, తాము అందరూ శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికే వోట్లు యిచ్చామని ఆయన తెలియజేశారు.

తెలంగాణాకు ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఏర్పడే అవకాశాలు యిప్పుడు దాదాపు వున్నట్లేనని రెవిన్యూమంత్రి తెలిపినట్లు హైదరాబాద్ నుంచి పి. టి. ఐ. వార్తా సంస్థ తెలియజేస్తున్నది. తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెస్ సంఘం పరిధిని విస్తరించడం వంటి ప్రత్యామ్నాయ ఏర్పాటు ద్వారా ప్రత్యేక పి. సి. సి. అన్నదాన్ని సాధించుకోవచ్చునని శ్రీమతి ఇందిరాగాంధి తమను కలుసుకున్న తెలంగాణా కాంగ్రెస్ వారుల ప్రతినిధి వర్గంతో చెప్పారని ఆయన వెల్లడించారు.

తెలంగాణకు కొంతకాలం పాటు ప్రత్యేక పి. సి. సి. ఏర్పడనందున యిదేమీ కొత్త కాదని, అందువల్ల ప్రత్యేక పి. సి. సి. ఏర్పాటు చేయాలని ప్రతినిధి వర్గం ప్రధానికి విజ్ఞప్తి చేయడం జరిగింది.

ప్రత్యేక పి. సి. సి. కొనసాగి వుంటే పరిస్థితి మరొక విధంగా వుండేదని ప్రధాని అన్నట్లు శ్రీ అచ్యుతరెడ్డి తెలిపారు. ఇప్పుడు దానినిపునరుజ్జీవింపజేస్తే యితర సరిణామాలు సంభవిస్తాయని ఆయన అన్నట్లు ఆయన తెలియ జేశారు.

—:o:—

కొచ్చిన్, అక్టోబరు 11 : 18 నెలల తర్వాత 4800 టన్నుల బొగ్గుతో ఒక నౌక నేడు కొచ్చిన్ రేవుకు చేరింది. ఈ బొగ్గు యూరప్ రైల్వేలకు కేటాయించబడింది. కేంద్ర వాణిజ్య సభ వారి విజ్ఞప్తిని పురస్కరించుకుని, కేంద్ర వాణిజ్యమంత్రి ప్రోత్సహించడానికిగాను ఏర్పాటు శాతం బొగ్గును నౌకల ద్వారా రవాణా చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది. దక్షిణ రైల్వేలో వ్యవస్థీకృతమయిన కారణం కారణంగా బొగ్గును నౌకల ద్వారా పంపించాలని కోరుతూ ఢిల్లీలో ఇటీవల సమావేశం జరిగింది.

పశ్చిమాసియాలో ఉద్రిక్తస్థితి పెరుగుదల

కొసిగిన్ హెచ్చరిక: ఇజ్రేల్ వైఖరివల్ల పరిష్కారావకాశాలు తగ్గినట్లు ప్రకటన

రాబట్, అక్టోబరు 11: పశ్చిమాసియాలో పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్నదని, ఇది మరోసారి యుద్ధానికి దారితీసేటంత అధ్వాన్నంగా ఉన్నదని సోవియెట్ ప్రధాని అలెక్సి కొసిగిన్ నిన్న ఇక్కడ హెచ్చరించారు.

మొరాకో ప్రధాని కిదిమ్ లామ్రాని, తన గౌరవార్థం చేసిన విందులో శ్రీ కోసిగిన్ మాట్లాడుతూ, పశ్చిమాసియా సమస్య శాంతియుతపరిష్కారానికిగాను ఈజిప్టు సహృద్భావ ధోరణి ప్రదర్శించినప్పటికీ, ఇజ్రేలీ నాయకుల దురాక్రమణ వైఖరి ఫలితంగా పరిష్కారం కుదిరే అవకాశాలు కనిపించడం లేదని అన్నారు.

శ్రీ కొసిగిన్ రాబట్‌లో మూడు రోజులు ఉండి మొరాకో నాయకులతో చర్చలు జరిపిన తర్వాత సంయుక్త ప్రకటన వెలువడింది.

ఆక్రమిత అరబ్ భూభాగాల నుంచి పూర్తిగా, బేషరతుగా దురాక్రమణ సేనలు వైదొలగేటట్లు తమ రెండు దేశాలు శక్తి వంచన లేకుండా కృషి చేయగలవని ఈ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ఆఫ్రికాలో, ముఖ్యంగా రొడీషియా, దక్షిణాఫ్రికాలలో పరిస్థితి తమకు తీవ్రాందోళన కలిగిస్తున్నదని, జాతి వివక్షణకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలను తమ రెండు దేశాలు బలపరచగలవని ఈ ప్రకటనలో తెలియ జేశారు.

రోజర్స్ ప్రకటన

వాషింగ్టన్, అక్టోబరు 11— మాస్కోకు కాల్సు రాకపోకలకు తిరిగి ప్రారంభించే సమస్యపై ఈజిప్టు, ఇజ్రేల్‌ల మధ్య బవుందరం కుదరడం సాధ్యమేనని తాను గట్టిగా అభిప్రాయ పడుతున్నట్లు అమెరికా విదేశాంగ మంత్రి విలియమ్ రోజర్స్ పునరుద్ఘాటించారు.

శ్రీ రోజర్స్ నిన్న ఇక్కడ ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తాను సమితి సర్వ ప్రతినిధి సభలో ఇటీవల సూచించిన ఆరు సూత్రాల పథకం సంప్రతింపులకు ప్రాతిపదికగా ఉంటుందనే ఉద్దేశ్యంతో చేసినదే నని ఆరు సూత్రాలలో ఏ ఒక్క దానికీ ఇజ్రేల్ విదేశాంగ మంత్రి అబా ఇబాన్ కూడా అభ్యంతరం చెప్పలేదని అన్నారు.

ఇజ్రేలీ దళాలు పాక్షికంగా ఉపసంహరించుకున్న తర్వాత సూయజ్ కాల్వను ఈజిప్టు దళాలు దాటి తూర్పు తీరానికి వెళ్లి ఉండే సమస్యపై పురోగతి జరగలేదని, ఉభయ పక్షాల సుహృద్భావంపై ఇది ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు.

"అబ్బాయ్ ఏవీ ముట్టుకోవడం లేదు, గాంధి టోపీవైపే చూస్తున్నాడు. మంత్రి అయ్యేటట్టు ఉన్నాడు. పెద్దయితే !"

తెలంగాణా శ్రేయస్సుకు ప్రత్యేక రాష్ట్రం

హైదరాబాద్ సభలో వేర్పాటువాదుల తీర్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 11 : తెలంగాణా సమస్యకు పరిష్కారం తెలంగాణా ప్రత్యేక రాష్ట్రమే అని ప్రత్యేక తెలంగాణా వాదులు నినదించారు. తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ బి. సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సులో తీర్మానం శ్రీ ఎన్. రామవీరరావు ప్రతిపాదించారు. శ్రీ నాయిని నరసింహారెడ్డి దానిని బలపరిచారు.

సీపీఐ పార్టీ శాసనసభ్యుడు శ్రీ ఎంగిరి విఠల్‌విట్టల్, శ్రీ ఇ. వి. పద్మనాభన్, శ్రీ వందేమాతరం రామచంద్రరావు, విద్యార్థి నాయకులు శ్రీ బి. పుల్లారెడ్డి, శ్రీ మధుసూదనరెడ్డి ప్రసంగాలలో పూర్వ తెలంగాణా ప్రజాసమితి డాక్టర్ మర్రి చెన్నారెడ్డిని తెలంగాణా ద్రోహిగా వర్ణిస్తూ విశేషంగా విమర్శించారు. సదస్సుకు ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ బి. సత్యనారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రత్యేక తెలంగాణా నినాదంపై పార్లమెంటుకు, ఉభయ శాసనసభలకు ఎన్నికయిన సభ్యులు ప్రత్యేక రాష్ట్ర వాదాన్ని విడనాడినందున వెంటనే, రాజీనామా చేయవలయునని లేని పక్షములో తెలంగాణా ప్రజలు వారికి తగు గుణపాఠం నేర్పగలరని సదస్సు తీర్మానించింది.

అధికార కాంగ్రెసులో చేరడంతో తెలంగాణా ప్రజలను డాక్టర్ చెనారెడ్డి మోసగించినదని ఏ కాంగ్రెసు ప్రభుత్వమైతే 300లకు మంది తెలంగాణా ప్రజల ప్రాణాలను బలిగొన్నదో ఆ ప్రభుత్వ పార్టీతో ఇప్పుడు వారు చేతులు కలపడం నగ్నచేటు అని తీర్మానంలో పేర్కొనబడింది.

ఆంధ్ర ప్రాంత ప్రజల పట్ల ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర వాదులకు ఏ విధమైన ద్వేష భావాలు లేవని, అయితే రాష్ట్రాన్ని విభజించితేనే రెండు ప్రాంతాలు శాంతియుతంగా సహజీవనం కొనసాగించగలమన్నగాఢ విశ్వాసము తెలంగాణావారికి కలదని సదస్సు తీర్మానించింది.

బొంబాయిలో జవుళి కార్మికుల సమ్మె

పోటీ కార్మిక సంఘాలచే విభిన్న ప్రకటనలు

బొంబాయి, అక్టోబర్ 11—జవుళి కార్మికులు నేటి ఉదయం 7 గంటలకు సమ్మె ప్రారంభించడంతో బొంబాయిలోని జవుళి మిల్లుల ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది.

పోటీ కార్మిక సంఘాలకు చెందిన కార్మికుల గుంపులు గుంపులుగా మిల్లుల గేట్లవద్ద గుమికూడారు. కార్మికులు పనిలోకి వెళ్లాలని రాష్ట్రీయ మిల్లు మజ్దూర్ సంఘం నాయకులు ఉద్బోధిస్తుంటే వెళ్లవద్దని కమ్యూనిస్టు ఆధిపత్యంలో గల ముంబాయిగిర్నీ కామ్‌గార్ యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

8.33 శాతం మేరకు కనీస బోనస్‌ను కోరుతూ నిరవధికంగా సమ్మె చేయవలసిందిగా ముంబ యిగిర్నీకామ్‌గార్ సంఘం పిలుపు ఇచ్చింది. నగరంలోని 56 మిల్లులలో ఆరు మినహా మిగిలినవి చాలా వరకు మూసివేయబడి ఉన్నాయని సీ. ఐ. టీ. యు. అధ్యక్షుడు శ్రీ కొల్హాట్‌కర్ తెలియజేశారు. సమ్మె పిలుపుకు బ్రహ్మాండంగా పాటించినందుకు ఆయన కార్మికులను అభినందించారు.

జవుళి మిల్లులలో సమ్మె పరిస్థితి గురించి రెండు కార్మిక సంఘాల నాయకులు రెండు రకాలుగా చెప్పడంతో నేటి మధ్యాహ్నం వరకు సమ్మె స్వరూపం స్పష్టం కాలేదు. నగరంలోని మొత్తం 60 మిల్లులలో పని చేస్తున్న రెండు లక్షల మంది జవుళి కార్మికులలో 112 మంది మినహా మిగతా ఉన్నరాష్ట్రీయ మిల్లు మజ్దూర్ సంఘంవారు తమ అనుచరులు సుమారు పన్నెండు మంది చొరికి పోవలసి వున్నారని తెలిపారు.

అయితే కమ్యూనిస్టు కార్మిక సంఘం వారు సమ్మె నిజమయినదనియనడం పేర్కొంటున్నారు.

60 మిల్లులలోను 27 మిల్లులు మొదటి షిఫ్టులో పూర్తిగా పని చేస్తున్నదని, 20 మిల్లులలో 40 నుంచి ఆరు శాతం వరకు కార్మికులు హాజరయినారని మజ్దూర్ సంఘం ప్రతినిధి తెలిపారు. 13 మిల్లులు మూతపడినట్లు తెలియ అన్నారు.

అయితే 52 మిల్లులలో మొదటి షిఫ్టు పని ప్రారంభం కాలేదని కమ్యూనిస్టు అధీన సంఘంవారు పేర్కొన్నారు. మూడుమిల్లులలో పాక్షికంగా పని చేస్తున్నాయని వారు ఒప్పుకొన్నారు.

సత్వరమే సిఖ్ఖు మాతృభూమి స్థాపన ఆవశ్యకత

తారాసింగ్ అకాలీదల్ తీర్మానం

లూధియానా, అక్టోబరు 11: సిఖ్ఖులు ఉత్తరహిందూ దేశంలో స్వేచ్ఛగా జీవించడానికి, తమ మత, సాంస్కృతిక అస్తిత్వాన్ని నిలుపుకొనడానికి వీలుగా "సిఖ్ఖు మాతృభూమిని" వెంటనే ఏర్పాటు చేయవలసిన అవసరం వున్నదని మాస్టర్ తారాసింగ్ వర్గానికి చెందిన అకాలీదల్ కార్యవర్గం నిన్న ఒక తీర్మానంలో పేర్కొన్నది.

సిఖ్ఖు మతస్థుల పరిస్థితులలో జరుగుతున్న మార్పులను పరిశీలించి ఈ తీర్మానం చేయడమైనదని, సంస్థ అధ్యక్షుడు శ్రీ సంత్ ఫతేసింగ్ తెలియజేశారు. సిఖ్ఖు మాతృభూమి సాధనకోసం దల్ ఒక కార్యక్రమాన్ని రూపొందిస్తుందని చెప్పారు.

కేంద్రం చర్యలపై శిరోమణి గురుద్వారా ప్రబంధక్ సంఘం విమర్శ

అమృత్‌సర్, అక్టోబర్ 11: ఢిల్లీలోని సిఖ్ఖు గురుద్వారాల పై జరపబడుతున్న అతిక్రమణలను కేంద్ర ప్రభుత్వం తీసుకొన్న చర్యలను శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ నిన్న గట్టిగా విమర్శించింది. సిఖ్ఖు మతస్థుల పవిత్ర వ్యవహారాలలో జోక్యం కల్గించుకునే విధానాలకు స్వస్తి చెప్పవలసిందిగా కమిటీ ఒక తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరింది.

కమిటీ అధ్యక్షుడు తేజా సింగ్ సమర్‌సింగ్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఢిల్లీలో ఎన్నికయిన సభ్యులు ఇప్పటికీ ఢిల్లీ నుండి బయలుదేరి వెళ్లారు.

తెలంగాణాకు ప్రత్యేక పి. సి. సి. ఏర్పాటు కాదట

రెవెన్యూ మంత్రి శ్రీ అచ్యుతరెడ్డి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబరు 11: పూర్వం ప్రజాసమితిలో వుండి నిన్నగాక మొన్నటి కాంగ్రెసులో చేరిన పార్లమెంటు సభ్యులు శ్రీ ఎం. సత్యనారాయణరావు, శ్రీ ఎస్. బి. గిరి కాంగ్రెసుకు రాజీనామా యివ్వడం తొందరపాటు చర్య అని రెవిన్యూ మంత్రి శ్రీ కె. అచ్యుతరెడ్డి నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పేర్కొన్నారు.

ఆరు సూత్రాల ప్రణాళిక అమలు చేయాలని సిమ్లా సభకు వెళ్లిన తాము, డాక్టర్ మర్రి చెన్నారావు ప్రభృతులంతా ప్రధానికి నివేదించడం జరిగిందని, అన్ని చర్యలు కున్నామని తాము ఎక్కడా చెప్పలేదని మాత్రమే ప్రధాని అన్నారని, రెవిన్యూమంత్రి చెప్పారు. మూడు విషయాలలో కేంద్ర ప్రభుత్వం త్వరలోచర్యగైకొనవచ్చునని ఆయనేఅన్నారు.

తెలంగాణా ప్రజల కోరికను అనుసరించి తెలంగాణా ప్రజలకు నాయకత్వం రావడం ప్రజలకు తృప్తి కలిగించాలని కేంద్ర నాయకుల అభిప్రాయంగా వున్నదని శ్రీ అచ్యుతరెడ్డి చెప్పారు. తెలంగాణాకు ప్రత్యేక కాంగ్రెస్ పార్టీ అవసరాలు అంతగా కనిపించడం లేదని, అయినప్పటికీ అభ్యర్థుల నిర్ణయంలో కాంగ్రెస్ సంఘంలో తెలంగాణా ప్రాంతీయ సంఘానికి పూర్తి స్వేచ్ఛ వుండే సూచనలున్నాయని ఆయన పేర్కొన్నారు.

సిమ్లా సభలను గురించి ప్రస్తావిస్తూ, కేంద్ర ఎన్నికల సంఘం సభ్యుల ఎన్నికపై అందరి దృష్టి కేంద్రీకరించబడిందని, తాము అందరూ శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికే వోట్లు యిచ్చామని ఆయన తెలియజేశారు.

తెలంగాణాకు ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఏర్పడే అవకాశాలు యిప్పుడు దాదాపు వున్నట్లేనని రెవిన్యూమంత్రి తెలిపినట్లు హైదరాబాద్ నుంచి పి. టి. ఐ. వార్తా సంస్థ తెలియజేస్తున్నది. తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెస్ సంఘం పరిధిని విస్తరించడం వంటి ప్రత్యామ్నాయ ఏర్పాటు ద్వారా ప్రత్యేక పి. సి. సి. అన్నదాన్ని సాధించుకోవచ్చునని శ్రీమతి ఇందిరాగాంధి తమను కలుసుకున్న తెలంగాణా కాంగ్రెస్ వారుల ప్రతినిధి వర్గంతో చెప్పారని ఆయన వెల్లడించారు.

తెలంగాణకు కొంతకాలం పాటు ప్రత్యేక పి. సి. సి. వున్నందున యిదేమీ కొత్త కాదని, అందువల్ల ప్రత్యేక పి. సి. సి. ఏర్పాటు చేయాలని ప్రతినిధి వర్గం ప్రధానికి విజ్ఞప్తి చేయడం జరిగింది.

ప్రత్యేక పి. సి. సి. కొనసాగి వుంటే పరిస్థితి మరొక విధంగా వుండేదని ప్రధాని అన్నట్లు శ్రీ అచ్యుతరెడ్డి తెలిపారు. ఇప్పుడు దానినిపునరుజ్జీవింపజేస్తే యితర సరిణామాలు సంభవిస్తాయని ఆయన అన్నట్లు ఆయన తెలియ జేశారు.

బ్రహ్మానందరెడ్డి: పరమానందం

వాజ్‌పాయ్ వ్యాఖ్య

మద్రాసు, అక్టోబరు 11 : ప్రధాన మంత్రి దేశ ఆర్థిక పరిస్థితిని బాగు చేయడానికి ప్రయత్నించే బదులు ముఖ్యమంత్రి అనుకున్నట్టు ఒకరి తరువాత ఒకరిని గద్దె దింపడానికి కృషి చేస్తున్నారని జనసంఘం అధ్యక్షులు శ్రీ అటల్ బిహారీ వాజపాయ్ నిన్నఇక్కడ బహిరంగసభలో విమర్శించారు.

శ్రీ సుభాడియాను గెంటి వేశారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి పరమానందం అనుభవిస్తున్నారు అని ఆయన అన్నారు. సుహార్తా సముఖ్యమంత్రి శ్రీ పి. సి. నాయుక్ పేరు కూడా జాబితాలో వున్నట్లు ఆయన చెప్పారు. పార్టీని, దేశాన్ని నడిపే పద్ధతి బదేనా అని ఆయన ప్రశ్నించారు.

దక్షిణాదికి ఆహారమండలం

కేరళ ప్రభుత్వ వైఖరి

కొచ్చిన్, అక్టోబరు 11— కేరళ, ఆంధ్ర మైసూరు, తమిళనాడులతో దక్షిణాది ఆహార మండలం పునరుద్ధరణను గురించి కేరళ ప్రభుత్వం అనుసరించే వైఖరి నిర్ణయం కాలేదు కాని, తమ రేషనింగ్ విధానం అమలుకు అవసరమైన బియ్యం తగినంతగా లభించనందువల్ల వాగ్దానాన్ని కేంద్రం నుంచి ప

EDUCATIONAL

Account Test (Andhra Pradesh) For Special & Departmental Tests — Summaries & Previous Years' Questions/Answers available. Prospectus Free, Apply Account Test Institute, Post Box 760, Madras-5.

RAJASTHAN STATE LOTTERIES

24 వ డ్రా
కోజాగరి డ్రా ఫలితములు
డ్రా తేదీ: 8—10—1971
1 వ బహుమతి రు. 5,000/—
నెం. E 201733
రు. 500 చొప్పున పొందిన 4 నెంబర్లు
A 017130 C 272097
B 019123 D 157375
ఇతర సీరీస్‌లోగల పై నెంబర్లకు బహుమతి రు. 50 వంతున 20 కన్సోలేషన్ బహుమతులు
డైరెక్టర్, స్మాల్ సేవింగ్స్ & స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూర్.

తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి
నిత్య అర్చన గృహస్థులకందరికి, ప్రస్తుతము తమ కుటుంబమునకు చెందిన మరణించిన సభ్యునిలో అర్చన సమయమున వర్తమానము చేయు హక్కు కలిగియుండియున్నది.
కొంతమంది ఏజెంట్లు మరియు గృహస్థుల తర్పణమునకై కల్పింపబడిన యీ ప్రత్యేక హక్కును తమ స్వలాభము కొరకు దుర్వినియోగపరచుచున్నారని మరియు పూర్తి వివరములు పొందవలసినవి.
1) పొడర్ "బెంటోనైట్" (మూసపోయు యిసుక నందలి బంకమన్ను స్థితిని అభివృద్ధి చేయుటకు) 500 కి.గ్రాములు.
2) చక్కని పాడిగా దంపి, చెరగుడిన కొబ్బెర బొగ్గు పొడి.
తేదీ: 11/71

రు. 10/— అకే ట్రాన్సిస్టర్
ఆల్‌వేవర్‌తో 3 బ్యాండ్ 1971 మోడల్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ పాకెట్ సైజు పరిమాణం
పరిశీలించి చిత్రములో చూపిన విధముగా పనిచేయుచున్నది.
పనిచేయని పక్షమున మరియు పనిచేయుచున్నప్పటికి ఆశించిన ధ్వని రాకపోయిన పక్షమున మరియు ఏవైనా లోపములు కలిగిన పక్షమున మరియు పాడైనట్లయిన

భారతి వైమానికదళం సర్వసన్నద్ధత

ఎలాంటి ఉపద్రవాన్ని అయినా ఎదుర్కొన గలదని చీఫ్ మార్షల్ లాల్ ప్రకటన

డార్జిలింగ్, అక్టోబర్ 11:

ఎలాంటి ఉపద్రవాన్ని ఎదుర్కొనడానికైనా భారత వైమానికదళం సిద్ధంగా ఉన్నదని ఎయిర్ చీఫ్‌మార్షల్ పి. సి. లాల్ నిన్న ఇక్కడ చెప్పారు.

అగ్నిప్రమాదం ఎప్పుడు సంభవిస్తుందో తెలియనందువల్ల ఎప్పుడో అప్రమత్తంగా మెలకువగా ఉండే అగ్ని నివారకదళం మాదిరిగా ఎలాంటి ఉపద్రవాన్ని అయినా సాధ్యమైనంత వరకు ఎదుర్కొనడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు వైమానికదళ ప్రధానాధికారి శ్రీ లాల్ చెప్పారు.

శ్రీ లాల్ ఇక్కడ పత్రికలవారితో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ, అంగబలం, సామగ్రి భారత వైమానిక దళానికిలాగా ఉన్నాయని, శత్రువులను దెబ్బతీసే శక్తి ఉన్నదనీ అన్నారు. ప్రపంచంలోని ఇతర దేశాల వైమానిక దళాలతో సమానంగా తమ వద్ద కూడా అధునాతన ఆయుధాలు ఉన్నాయనీ, చాలవరకు అధునిక విమానాలు కూడా ఉన్నాయనీ ఆయన అన్నారు.

భారత వైమానిక దళం గత ఏడాదికన్న ఈ సంవత్సరం మెరుగైన పరిస్థితిలో ఉన్నదన్నారు.

రక్షణలో స్వయంపోషకత్వాన్ని గురించి మాట్లాడుతూ, ప్రపంచంలో ఏ దేశమూ పూర్తిగా స్వయంపోషకత్వంగా ఉండదన్నారు. కొన్ని రకాల సైనిక సామగ్రికి ఎవరైనా ఇతరులపై ఆధారపడవలసి ఉంటుందనీ, భారత వైమానిక దళం క్రమంగా అధునాతనం అవుతున్నదనీ, రోజు రోజుకు స్వయం సమృద్ధి ముఖ్యంగా విమానాలలో సాధిస్తున్నదనీ శ్రీ లాల్ తెలిపారు.

బాలెట్ పత్రాలు న్యాయమూర్తిచే పరిశీలన

సుప్రీంకోర్టు సతిపాదన

న్యూఢిల్లీ, అక్టోబరు 11—రెండు ఢిల్లీ పార్లమెంటరీ నియోజక వర్గాలలో రసాయన ద్రవ్యాలలో ముంచిన బాలెట్ పత్రాలు వాడారని వచ్చిన ఆరోపణపై యీ పత్రాలను అక్కడక్కడ న్యాయమూర్తి చేత పరిశీలన చేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది.

ఈ నియోజక వర్గాలలో నెగ్గిన కాంగ్రెసు అభ్యర్థులు శ్రీ శశిభూషన్, శ్రీ అమర్‌నాథ్ చోప్రాలను అప్పీళ్లను న్యాయమూర్తి హెగ్డే విచారిస్తూ పై ప్రతిపాదన చేశారు. దీనిపై అభ్యర్థుల అభిప్రాయాలను కోరుతూ యీ పరిశీలన వల్ల బాలెట్ పత్రాలపై సంబంధించిన అనుమానం తొలగి పోగలదన్నారు. దక్షిణ ఢిల్లీ, సర్కార్ నియోజక వర్గాలలో పోలయిన బ్యాలట్ పత్రాలను పరిశీలించడానికి ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన అనుమతిపై యీ ఉభయులూ సుప్రీం కోర్టుకు అప్పీలు చేశారు.

కైరోలో శివానంద స్వామి నిర్బంధం

కైరో, అక్టోబరు 11: భారతీయుడైన శివానందస్వామి విష్ణు ఎక్కడ వున్నదీ తెలియరావచనలసి ందనికోరుతూ ఇక్కడ భారత రాయబారకార్యాలయంవారు ఈజిప్టు విదేశాంగమంత్రిత్వ శాఖకు ఒక లేఖ అందజేశారు.

స్వామి శివానంద విష్ణు, తన అమెరికన్ మిత్రునితో కలిసి సూయజ్ కాల్వ ప్రాంతంలో గత బుధవారం నాడు విమానంనుంచి శాంతి కోరే కరపత్రాలు జారవిడిచిన తర్వాత కైరో విమానాశ్రయంలో దిగారు.

స్వామిజిని ఈజిప్టు సైనిక అధికారుల్ నిర్బంధించారని భావించబడుతోంది.

స్వామిజీని, ఆయన అమెరికన్ మిత్రుని దేశంనుంచి పంపివేశారో లేక, కైరోలోనే నిర్బంధంలో వుంచారో అధికార ప్రతినిధి ఎవరూ చెప్పలేకపోతున్నారు.

స్వామి వద్ద భారతీయ పాస్‌పోర్టు వున్నదీ లేనిదీ కూడా భారత రాయబార కార్యాలయం వారి వద్ద సమాచారం లేదు.

స్వామిని కలుసుకునేందుకు అనుమతించాలని కూడా భారత రాయబార కార్యాలయం వారు ఈజిప్టు విదేశాంగ శాఖ అధికారులను విజ్ఞప్తి చేశారు.

తూర్పుబెంగాల్‌కు పీపుల్స్ పార్టీ ప్రతినిధివర్గం

ఒక ప్రముఖుని ఉపసంహరణ

కరాచీ, అక్టోబరు 11: తూర్పు బెంగాలేతర పాకిస్తాను పీపుల్స్ పార్టీ ప్రతినిధివర్గం ఒక రోజు గంటలకు బయలుదేరుతుందనగా, ఆ ప్రతినిధివర్గంనుంచి పార్టీ కరాచీ కార్యదర్శి మిరాజుమహమ్మదీఖాన్ ఉపసంహరించుకున్నారు. తూర్పు పాకిస్తాన్‌లో అధికారాన్ని అప్పగించడం, ప్రజాస్వామికేతర పార్టీలకు హస్తగతం చేయరని అనుమతి ఆలోచిస్తూ యీ ప్రతినిధివర్గం నుంచి ఆయన తప్పుకున్నారు.

శ్రీ భుట్టో మీరు ఒక ప్రకటన చేస్తూ తాము తూర్పుబెంగాలేతర పార్టీలను ఆహ్వానించడం అనివార్యమనారు.

తూర్పు బెంగాల్‌లో 78 అసెంబ్లీ స్థానాలకు ఈ నెల 17న జరగడం దృష్ట్యా అక్కడి పరిస్థితిని మదింపు చేయడానికి ఈ ప్రతినిధి వర్గాన్ని ఉద్దేశించారు.

జమాత్—ఇ—ఇస్లామీ పార్టీ నాయకుడు ప్రత్యర్థులనందరినీ చిత్రహింస చేస్తున్నారనీ, ఇందులకు వారి రహస్యాలను వినియోగిస్తున్నారనీ శ్రీ భుట్టో చెప్పారు.

అమెరికా 'రెండు చైనాల' వైఖరి

మారిషస్ సమర్థన

న్యూయార్క్, అక్టోబరు 11—సమితిలో రెండు చైనాలకు ప్రాతినిధ్యం లభించేటట్టు చూడాలన్న అమెరికా విధానానికి మరికొంత సమర్థన లభించింది.

అమెరికా ప్రతిపాదించే తీర్మానాలను బలపరచడమేగాక, ప్రతిపాదకుల జాబితాలో మారిషస్ కూడా చేరింది.

అమెరికా తీర్మానాలను జపాన్, మరి 18 దేశాలు కలసి సమితిలో ప్రతిపాదిస్తున్నవి.

వాజ్‌పాయ్ ప్రకటనపై కరుణానిధి విమర్శ

మద్రాసు, అక్టోబరు 11: డి. ఎం. కె. కార్యక్రమం లేదనటూ జనసంఘ్ నాయకుడు శ్రీ ఎ. బి. వాజ్‌పాయీ చేసిన ఆరోపణను తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి ఖండించారు. పేద ప్రజల, వెనుకబడిన ప్రజల సంక్షేమమే తమ పార్టీ ఆర్థిక కార్యక్రమం ప్రధాన సూత్రమన్నారు.

అయితే ధనికవర్గాలకు, అభివృద్ధి నిరోధక శక్తులకు జనసంఘ్ ప్రాతినిధ్యం వహిస్తున్నదని అలాంటి పార్టీకి డి. ఎం. కె. కు ఆర్థిక కార్యక్రమం లేదని చెప్పే హక్కు లేదనీ శ్రీ కరుణానిధి అన్నారు. అలాంటి విమర్శ కమ్యూనిస్టు పార్టీనుంచిగాని, ఉగ్రవాద పార్టీనుంచిగాని వస్తే, దానికి తగు సమాధానం చెప్పగలమన్నారు.

శ్రీలంకకు చైనా ఋణసహాయం

బిల్లు కొనుగోలుకై

కొలంబో, అక్టోబర్ 11 · చైనా శ్రీలంకకు వడ్డీ లేకుండా నాలుగు కోట్ల రూపాయల దీర్ఘకాలిక ఋణాన్ని మంజూరు చేసింది. ఈ డబ్బుతో శ్రీ లంక, చైనానుంచి లక్ష టన్నుల బియ్యం దిగుమతి చేసుకుంటుంది. ఈ సరకు వచ్చే జనవరి ఆఖరుకు కొలంబో చేరుకుంటుంది.

శ్రీలంకకు, చైనా వడ్డీ లేకుండా ఋణం ఇవ్వడం ఇది రెండవసారి.

శ్రీలంకకు విదేశీ ద్రవ్యం కొరతగా వున్నందున 12 సంవత్సరాలలో ఈ ఋణాన్ని తిరిగి చెల్లించే అవకాశమివ్వబడింది.

కొత్త కాంగ్రెసు ప్రత్యామ్నాయ పార్టీ జనసంఘ్ మాత్రమే

వచ్చే ఏడు ఎన్నికలలో ఋజువు కాగలదని వాజ్‌పాయీ ప్రకటన

మద్రాసు, అక్టోబరు 11—కొత్త కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయపార్టీ జనసంఘం మాత్రమేనని రాష్ట్ర శాసన సభకు 1972 లో జరిగే ఎన్నికలలో ఋజువు కాగలదని జనసంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. బి. వాజపాయ్ నిన్న ఇక్కడ ఒకబహిరంగ సభలో మాట్లాడుతూ చెప్పారు.

లోక్‌సభకు జరిగిన మధ్యంతర ఎన్నికలలో కొత్తకాంగ్రెస్ ఘనవిజయాన్ని సాధించిందికాని ఆ తర్వాత పరిస్థితులు మారాయనీ, 1972లో కొత్త పోటాపోటీకి తాము సిద్ధపడుతున్నామనీ ఆయన చెప్పారు.

ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయో తాము చెప్పలేము కాని ప్రభుత్వయంత్రాంగాన్ని కొత్త కాంగ్రెస్ దుర్వినియోగం చేయవచ్చు నని తాము భయపడుతున్నామనీ అన్నారు. వారు ఆశావాదాన్ని దుర్వినియోగం చేయగలరనీ, ప్రధానమంత్రి కావాలనుకున్నవోటికి వైమానికదళం విమానంలో వెళ్లగలరనీ ఆయన అన్నారు.

ఢిల్లీ పాలక వ్యవస్థ ఎన్నికలలోను, ఒరిస్సా ఉపఎన్నికలలోను పార్టీకి కలిగిన వోటమిని గురించి కొత్తకాంగ్రెసు ఆలోచించటం లేదనీ, సిమ్లా ఎ. ఐ. సి. సి. కళావిహీనంగా ఉన్నట్లు పత్రికలలో వార్తలు వచ్చాయనీ అన్నారు. కొత్తకాంగ్రెసులో నాయకత్వాన్ని విమర్శించరాదన్న భావం ఉన్నదనీ, ఎవరైనా విమర్శిస్తే, వారిని వెలివేయడం జరుగవచ్చునని అన్నారు.

తక్కిన ప్రతిపక్షాల మాదిరిగా జనసంఘం భిన్నాభిప్రాయం కాదని లేదనీ, అది రోజురోజుకు శక్తిని పుంజుకుంటున్నదనీ అన్నారు.

మధ్యంతర ఎన్నికలలో కొత్తకాంగ్రెస్ సృష్టించిన గరీబీ హటావో నినాదాన్ని తప్పు నినాదంగా పేర్కొంటూ, దారిద్ర్య నివారణకు, ప్రతి పౌరునికి ఉపాధి చూపడానికి, పెట్టుబడిని ప్రోత్సహించడానికి, దేశంలో పన్నులు తగ్గించడానికి జనసంఘంకు నిర్దిష్టమైన పథకం ఒకటి ఉన్నదని శ్రీ వాజపాయ్ తెలిపారు.

భూసంస్కరణలను విశ్వాసంతో అమలు చేయమనీ, దున్నేవానికి భూమి చెందాలనీ అన్నారు. సాగు భూములకన్నిటికీ నీటిపారుదల సౌకర్యాలు ఉండాలి, మిగులు భూములను భూములు లేనివారికి పంచిపెట్టాలి.

పారిశ్రామికీకరణాన్ని ప్రస్తావించి, పరిశ్రమలు కార్మికులకు లాభాంశం కలిగించే విధం ఉండాలన్నారు. పెట్టుబడికి కారణమన్నారు. జనసంఘం విధానం ఇదికాగా, కొత్తకాంగ్రెస్ నినాదాలు మాత్రం లేదనిపించన్నారు.

డి. ఎం. కె. ను విమర్శిస్తూ, జనసంఘం ప్రజల పార్టీయనీ, అన్ని తరగతులు ప్రజలు దీనిలో ఉన్నారనీ చెప్పారు. డి. ఎం. కె. ఎవరికి ప్రాతినిధ్యం వహిస్తుందని ప్రశ్నిస్తూ, అది కార్మికుల పార్టీ కాదనీ తమ ఉద్దేశం అన్నారు.

పనిచేసే హక్కును ప్రాథమిక హక్కులలో చేరుస్తూ రాజ్యాంగాన్ని సవరించాలని తాము పార్లమెంటులో చేసిన సూచనను, డి. ఎం. కె. సభ్యులు సమర్థించలేదన్నారు. సాంఘిక భద్రత పద్ధతి, ఉచిత విద్య, ఉచిత వైద్య సహాయం ఉండాలన్న తమ సూచనపై పార్లమెంటులోని డి. ఎం. కె. సభ్యులు మద్దతు వహించారన్నారు.

ధరలు పెరుగుదలకు వ్యతిరేకంగా ఆందోళన జరపాలని జనసంఘం నిశ్చయించిందనీ, దీనిలో చేరవలసినదిగా డి. ఎం. కె. ను కోరుతున్నామనీ శ్రీ వాజపాయ్ చెప్పారు.

జనసంఘం కార్యదర్శి శ్రీ జగన్నాథరావ్ జోషి మాట్లాడుతూ, బంగ్లాదేశ్ సమస్యను ప్రధానమంత్రి అనవసరంగా అంతర్జాతీయ రంగానికి తీసుకు వెళ్లకపోతే, ఇదిసల్ప విషయమనీ, భారతదేశం బంగ్లాదేశ్ స్వాతంత్ర్య యోధులకు పూర్తి సహాయం ఇచ్చి ధైర్యంగా వ్యవహరించి ఉంటే ఇది తేలికగా పరిష్కారమయ్యేదనీ అన్నారు. అమెరికా, రష్యాలను యూహించడానికి మారుగా దీనితో సంబంధం పెట్టుకో వద్దని ఆ దేశాలకు చెప్పవలసిందన్నారు. ఇప్పుడు మనకు కలిగేది మరో అవమానం మాత్రమే అన్నారు. బంగ్లాదేశ్‌ను భారతదేశం వెంటనే గుర్తించాలన్నారు.

డేవిస్ కప్ అమెరికా కైవసం

బ్రాస్లావ్, ఉత్తర కెరోలినా, అక్టోబర్ 11: డేవిస్‌కప్ టెన్నిస్ ఛాలెంజ్ రౌండ్‌లో అమెరికా నిన్న ఇక్కడ రుమేనియాను 3—1 స్కోరుతో పోడించడం ద్వారా డేవిస్ కప్‌ను కైవసం చేసుకొంది. మొదటి మూడు ఆటలలో రుమేనియా అమెరికా, ఒక ఆటను రుమేనియా నెబ్బకోగా మిగిలిన రిచర్డ్ సింగిల్స్‌లో అమెరికా ఆటగాడు స్టాక్‌స్మిత్ రుమేనియాకు చెందిన టిరియాక్‌ను 3—6, 6—3 6—0 స్కోరుతో పోడించింది.

అమెరికా డేవిస్‌కప్‌ను గెలుచుకోవడం సరసగా ఇది నాల్గవసారి.

నేరనిరోధ సప్తాహం: రాష్ట్రపతి, ప్రధాని సందేశాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 11—నేరం అనేది స్థూలంగా ఒకసాంఘిక దుష్యం అన్నమాత్రాన్ని అంగీకరించినప్పుడు దానిని నివారణ కృషి అనే దానికి అత్యంత ప్రాధాన్యత, ప్రయోజనం ఉండి తీరాలని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి దేశ వ్యాప్తంగా నిన్నటి నుంచి పాటించబడుతున్న నేరనిరోధక సప్తాహం సందర్భంలో ఒక సందేశాన్ని ఇచ్చారు. సామాజిక రక్షణకు నిరంతర జాగరూకత అనేది పటిష్టమైన హామీ కాగలదని, నేరనిరోధానికి సర్వశక్తుల సమీకరణకు అది ధారి తీయగలదని కూడా ఆయన తన సందేశంలో అన్నారు.

ప్రధాని సందేశం

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఒక సందేశమిస్తూ భద్రతను కాపాడుకోవడంలోనే తమకు శ్రేయస్సు కలదని స్త్రీలు, పురుషులు గుర్తించడంలోనే నేరనిరోధక శక్తి ఇమిడి ఉందనీ, కేవలం రక్షణ ఏర్పాట్లు, నేరాలు పనికట్టడం ఎగైరాలవల్లనే ప్రయోజనం ఉండదన్నారు. పరిపాలన యంత్రాంగం, విద్యావిధానం ద్వారా సహనం—ధర్మభావం పెంపొందగలదని, నాగరిక జీవితానికి ఇది మూల సూత్రమని కూడా వివరించారు.

నేర నిరోధంలో ప్రజలు నిర్వహించ దగిన పాత్రను వివరించడానికి, పోలీసుల ద్వారా లభ్యం కాగల సహాయాలు వివరించడానికి అన్ని రాష్ట్ర రాజధానులలోను, పట్టణాలలోను ఈ వారం రోజులు సభలు— ప్రదర్శనలు జరుగుతాయి. పోలీసులతో ప్రజలు సహకరించవలసి అవసరతను వివరిస్తారు.

స్వరన్‌సింగ్ ప్రకటన: మార్క్సిస్టుల నిరసన

కలకత్తా, అక్టోబరు 11· పాకిస్తాన్ పరిధికి లోబడి ఒక రాజకీయ పరిష్కారం కుదరాలంటూ ఏ. ఐ. సి. సి.లో శ్రీ స్వరన్ సింగ్ చేసిన సూచనను మార్క్సిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో విమర్శించింది.

ఈ సూచన రాజీపడటమేనని, ప్రభుత్వం యిలా దిగజారిపోతున్నందుకు నిరసనగా ప్రజా స్వామ్యవాదులు ప్రదర్శనలు జరపాలనీ కూడా పొలిట్‌బ్యూరో నిజ్జప్తి చేసింది.

ఆకాశవాణి

తెలుగు వార్తలు: ఉ. 7.05, 12.30, సా. 7.05
ఆంగ్లంలో వార్తలు: ఉ. 7.02, 9.10, 9.02 మ. 2.00, సా. 7.00 రా. 9.00.

బుధవారం అక్టోబరు 13

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

విశాఖపట్నం: 322.6 మీ.
కడప: 333.3 మీటర్లు
సా. 5.30 నుండి రా. 12.00 వరకు

ఉ. 6.00 సంగీతారంభం 6.06 మంగళధ్వని 6.10 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.55 వీణ 7.04 కార్యక్రమ వివరణ 7.15 బి. రామకృష్ణశాస్త్రి గారి చిత్రం 8.20 పాటలు 8.35 సమాప్తి.

మ. 11.45 ఉన్నత పాఠశాలకు 12.05 చిత్రసీమ 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 వాద్యగోష్ఠి 1.30 మహిళా సమాజం 2.10 చిత్రసీమ

సా. 5.30 విజయవాడ వరకు 5.55 ప్రసార విశేషాలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామసీమలు 7.00 ఆంధ్ర అమృతకళ 7.15 భక్తి సీమ 7.45 బి. మ్మాయి— పాటలు 8.15 ఇ. నాగరాజు : గాత్రం 9.15 చిత్రసీమ 9.30 రేడియో సంగీత మమ్మేళన్ 10.45 రేడియో సంగీత మమ్మేళన్ 12.00 జనగణమన.

హైదరాబాద్-బి

(217.4 మీటర్లు)

ఉ. 6.30 సంగీతారంభం 7.35 హిందూస్థానీ సంగీతం 8.00 కర్ణాటక సంగీతం 8.20 చిత్రతరంగిణి 8.35 సినిమాలు 9.00 సినిమాలు.

మ. 2.00 ఆంతోని మాత్యూస్: వయోలిన్ 2.20 సినిమాలు 2.50 వయోలిన్

సా. 5.30 హిందూస్థానీ సంగీతం 5.45 సినిమాలు 7.02 నాటి కార్యక్రమం 7.20 పల్లె పట్టు 8.35 సుగం సంగీత 9.00 సినిమాలు 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

విశాఖపట్నం: 322.6 మీ.
ఉ. 6.00 నుండి 9.00 వరకు
మ. 11.45 నుండి 2.30 వరకు

ఉ. 6.00 సంగీతారంభం 6.10 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.55 వీణ 7.04 కార్యక్రమ వివరణ 7.15 బి. రామకృష్ణశాస్త్రి గారి చిత్రం 8.20 పాటలు 8.35 సమాప్తి.

మ. 11.45 ఉన్నత పాఠశాలకు 12.05 చిత్రతరంగిణి 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 వీణమీటుతలు 1.20 చిత్రతరంగిణి 1.30 మహిళాసమాజం 2.11 సన్నాలాల్‌ఘోష్ : వేణువు

సా. 5.30 బి. రామకృష్ణశాస్త్రి: గాత్రం 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 లలిత సంగీతం 6.30 జానపద గేయాలు 6.45 వెలుగు బాట 7.15 సంగీతములు 7.45 నాటిక 8.15 శుక్రవారం 8.25 లలిత సంగీతం 9.30 రేడియో సంగీత మమ్మేళన్ 12.00 జనగణమన.

మద్రాసు-ఎ

(416.7 మీటర్లు)

ఉ. 5.55 సంగీతారంభం 6.35 సంగీతం 7.30 జానపద గేయాలు 7.45 ఎం. ఎస్. సుబ్బులక్ష్మి 9.04 చిత్రగీతం

మ. 11.40 ఉన్నత పాఠశాలకు 12.00 ప్రత్యేక కార్యక్రమము 12.50 మిత్రులై 1.30 చిత్రగీతం 1.40 వాద్య కచ్చేరి 2.30 డి. పట్టమ్మాళ్: గాత్రం 3.24 మిత్రులై.

సా. 5.00 వాద్య సంగీతం 6.35 వాద్య సంగీతం 6.45 చిత్రగీతం 8.00 నాటిక 8.30 ఛాన్సెలర్ 9.30 రేడియో సంగీత మమ్మేళన్ 10.45 రేడియో సంగీత మమ్మేళన్ 12.00 జనగణమన.

రాష్ట్రాలలో పన్నుల ఒకాయిల పన్నులు

ముఖ్యమంత్రుల సభలో చర్చ

న్యూఢిల్లీ, అక్టోబరు 11 : రాష్ట్రాల ముఖ్యమంత్రులు మంగళవారం ఇక్కడ సమావేశమైనప్పుడు పన్నుల ఒకాయిలు, పోవర్ డ్రాప్టుల సమస్యలు ప్రధాన చర్చనీయాంశాలు కానున్నవి.

పన్ను ఒకాయిలను శీఘ్రంగా వసూలు చేయవలసిందిగా కూడా రాష్ట్రాలను కోరడం జరుగుతుంది.

పోవర్‌డ్రాప్టుల సమస్యను అదుపు చేయగలిగిన స్థాయికి తెచ్చేందుకు ఖచ్చితమైన పరిష్కారం ఏదీ రూపొందించబడినట్లు కనిపించక పోయినప్పటికీ, ప్రణాళికేతర ఖర్చును తగ్గించడం ద్వారా ఆర్థిక క్రమ సంబంధమైన క్రమశిక్షణను కాపాడటంలో సహకరించ వలసిందిగ కేంద్ర ఆర్థిక మంత్రి ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేయవచ్చు. అదనపు వసూలను సమకూర్చుకొనక పోయినా, ఆర్థిక వ్యవహారాల నిర్వహణలో వివేకాన్ని ప్రదర్శించకపోయిన యెడల అభివృద్ధి పథకాలే దెబ్బతిని పోతాయని కూడా రాష్ట్రాలకు చెప్పడం జరుగుతుంది.

కేంద్రప్రణాళికాశాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఇచ్చిన సూచనసమసరించి 1972—73 వార్షిక ప్రణాళికపై పెట్టుబడి, ప్రస్తుత సంవత్సరం ప్రణాళిక కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడి పెట్టేందుకు ఆమోదించబడిన రు 3024 కోట్లు మొత్తం కంటే కాస్త హెచ్చుగా ఉంటుంది. వచ్చే ఏడాది ప్రణాళిక పరిమాణం ఈ సంవత్సరాంతానికి కాని తెలియదు. ఈలోగా ప్రణాళికా సంఘం, కేంద్ర, రాష్ట్ర మంత్రిత్వశాఖలతో చర్చలు పూర్తి చేస్తుంది.

వనరుల సమీకరణ విషయమై ముఖ్యమంత్రులు చేసే మదింపు దృష్ట్యా వచ్చే సంవత్సరం రాష్ట్రాల పెట్టుబడి నిర్ణయం అవుతుంది. ఇకపోతే నమూనాగా సంవత్సరాలలో సాధించిన ఫలితాల దృష్ట్యాను శీఘ్రమైన రంగాలలో భర్తీ చేయవలసిన లోటుపాట్ల దృష్ట్యాను కేంద్రరంగం ప్రణాళికను రూపొందించడం జరుగుతుంది.

1972—73 వార్షిక ప్రణాళికపై పెట్టుబడి రు 200 కోట్లనుంచి రు 300 కోట్లవరకు ఎక్కువగా ఉన్న రాష్ట్ర రంగంలో పెట్టుబడి, కేంద్ర రంగంలో పెట్టుబడిపెట్టాల్సి హెచ్చుగా ఉంటుందని భావించి అందుకు అవసరమైన సూచనలను అట్టి తెలుస్తోంది.

ప్రణాళిక మధ్యంతర సమీక్షను కేంద్రాన్ని సరిపరిశీలించేందుకు ముఖ్యమంత్రులు ఈ నెల జాతీయాభివృద్ధి మండలి డిసెంబరు మొదటి వారంలో ఇక్కడ సమావేశమైనప్పుడు 1972—73 వార్షిక ప్రణాళిక అమలుకై కేంద్ర సహాయం ఏ మేరకు లభించేది రాష్ట్రాలకు తెలుస్తుంది. ప్రస్తుత సంవత్సర ప్రణాళికపూర్తి కాలానికి రాష్ట్రాలకు కేంద్రం మొత్తం రు 3500 కోట్లు మేరకు సహాయం చేయాలని ఎరిగిన విత్త సంఘం మిందాలుకి మొదటి మూడు సంవత్సరాలకుగాను కేంద్రం ఇంతవరకు రు 1950 కోట్లు సహాయం వాగ్దానం చేసింది.

ఆర్థిక దృక్పథంతోచూస్తే మొదటి రెండు సంవత్సరాలలోనూ ప్రణాళిక అమలులో రాష్ట్రాలు బాగానే కృషి చేసినట్లు వెల్లడి అవుతోంది. మొత్తం నిధి రాష్ట్రాలన్నీ కలిపి, ఆమోదించబడిన ప్రణాళిక పెట్టుబడికంటే రు 277 కోట్లు అధికంగా ఖర్చు చేశాయి.

ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలో కేంద్రరంగంలో పెట్టుబడి రు 440 కోట్ల మేరకు తగ్గింది. దీనివల్ల నాలుగవ పంచవర్ష ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలో పెట్టుబడి పెట్టవలసిన మొత్తం 163 కోట్లు మేరకు తగ్గినట్లు ప్రణాళికా సంఘం వర్గాల ద్వారా తెలిసింది. ఈ తగ్గుదల ఉక్కు, రసాయనిక ఎరువుల సహా కీలక పరిశ్రమలలోనూ, గనులు, రవాణా రంగాల లోనూ సంభవించింది.

కేంద్రప్రభుత్వ పన్నులలో అధికమైన వాటాలభించడంవల్లను, మార్కెటింగ్‌లో హెచ్చుగా ఋణాలు స్వీకరిస్తూండటం వల్లను, సమీపాన తొమ్మిది రాష్ట్రాలకు కేంద్రప్రభుత్వం పోవర్ డ్రాప్టులు, ప్రత్యేక సదుపాయాలు లభించి నేరుగాం వల్లను రాష్ట్రాలు ఇతోధికంగా ఖర్చు చేయగలిగాయి. అయితే కేంద్రం నుంచి బదలీ చేయబడిన వనరులలో కొంతభాగం ప్రణాళికేతర అవసరాలకు వినియోగించు కొనడం జరిగింది. కొన్ని రాష్ట్రాలు ప్రణాళికా సంఘం అనుమతించని పథకాలపై ఈ ధనాన్ని వినియోగించినట్లు కూడా తెలిసింది.

మహారాష్ట్ర, తమిళనాడు, మధ్యప్రదేశ్, గుజరాత్, మైసూరు వంటి కొన్ని రాష్ట్రాలు అదనపు వనరులు సమీకరించుకొనగలిగాయనీ, బీహార్, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాలు ఈ విషయంలో వెనకబాటుతనం ఉంటుందనీ తెలిసింది. హరియానా, పంజాబ్, ప్రణాళికా కాలంలో ఉత్తరప్రదేశ్ రు 175 కోట్ల మేరకు అదనపు వనరులు సమీకరించుకోగలిగింది. ఆంధ్రప్రదేశ్ రు 30—35 కోట్ల మేరకు నష్టపోయినట్లు గమనించింది. దీనివలన కొన్ని అదనపు వనరులను విడుదలచేయడంవల్ల ప్రణాళికా కాలంలో ఆంధ్రప్రదేశ్ సమకూరిన రు 8 కోట్ల మేరకు మాత్రమే అదనపు వనరులు సమకూర్చుకోగలిగింది. బీహార్ రు 100 కోట్ల మేరకు, పశ్చిమ బెంగాల్ రు 70 కోట్ల మేరకు అదనపు వనరులు సేకరించుకోనవలసి ఉండగా, బీహార్ రు 17 కోట్ల, పశ్చిమబెంగాల్ రు 41 కోట్ల మాత్రమే సేకరి చగలిగాయి.

ఎనిమిది, తొమ్మిది రాష్ట్రాలు పోవర్ డ్రాప్టులు పుచ్చుకున్నాయి. 1971 జూన్ నాటికి ఈ పోవర్ డ్రాప్టులమొత్తం రు 254 కోట్ల మేరకు ఉంది.

బోనసు వివాదంపై తాత్కాలిక పరిష్కారం

బొంబాయిలో మిల్లు యజమానులు, పనివారికి మధ్య ఒడంబడిక: దీపావళి లోగా చెల్లింపు

బొంబాయి, అక్టోబరు 11 : బోనసుకు సంబంధించి ఖాదిల్కర్ సూత్రం మార్గదర్శకంగా మిల్లు యజమానులు, ఇ. ఎస్. టి. యు. సి. ఆధ్వర్యంలో గల రాష్ట్రమిల్లు మజ్దూర్ సంఘంవారు ఒక తాత్కాలిక పరిష్కారం కుదుర్చుకున్నారని మహారాష్ట్ర కార్మికమంత్రి శ్రీ ఎస్. ఎం. తిడ్కే నిన్న ఇక్కడ ప్రకటించారు.

మిల్లు యజమానుల సంఘం ప్రతినిధులతోను, మజ్దూర్ సంఘ ప్రతినిధులతోను, వేర్వేరుగాను, ఉభయులతోను కలసి శ్రీ తిడ్కే నిన్న ఆరు గంటలు చర్చలు జరిపారు. ఈ పరిష్కారం ప్రకారం దీపావళికి ముందుగా కార్మికులకు బోనసు చెల్లిస్తారు. ఈ ఒప్పందం వల్ల లక్ష 50 వేల మంది కార్మికులకు అయిదు కోట్ల రూపాయల మేరకు డబ్బు వస్తుందని పనివారి సంఘం ప్రతినిధి చెప్పారు.

పనివారికి ఒక శాతం నుండి నాలుగు ఒకటి బై మూడు శాతం మేరకు అడ్వాన్సు ఇస్తారని శ్రీ తిడ్కే పత్రికా విలేకరులకు చెప్పారు. తరువాత చర్చలు జరిగిన అనంతరం చెల్లించవలసిన మొత్తాన్ని తేలుస్తారన్నారు. చర్చలు మజ్దూర్ సంఘంవారికి మిల్లు యజమానుల సంఘానికి జరుగుతాయి.

ప్రతి పారిశ్రామిక సంస్థ ఎంత బోనసు చెల్లించాలని తేల్చే సందర్భంలో ఆ సంస్థ ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు.

బోనసు పథకం యావత్తు పరిశీలించడానికి ఒక సంఘాన్ని నియమించాలని కోరడం జరిగిందని శ్రీ ఖాదిల్కర్ గత వారము ఇక్కడ పేర్కొన్నారు.

ఎలాంటి ఆందోళనలకు దిగవద్దని మిల్లు పనివారికి శ్రీ తిడ్కే విజ్ఞప్తి చేశారు.

గత కొద్ది రోజులుగాను జరిగిన చర్చల దృష్ట్యా నిన్న జరిగిన తాత్కాలిక పరిష్కారం దృష్ట్యా ప్రస్తుతం సమ్మె జరపడం సమంజసం కాదని ఆయన అన్నారు.

కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో గల గుర్తింపు లేని ముంబాయిగిర్నికామ్‌గార్ సంఘంవారు నేటి నుండి నిరవధిక సమ్మె చేస్తామని పేర్కొని ఉన్నారు. దానిని ప్రత్యక్షంగా మంత్రి తమ గోష్ఠిలో ప్రస్తావించలేదు.

తాత్కాలిక పరిష్కారం పట్ల రాష్ట్రీయ మిల్లు మజ్దూర్ సంఘ ప్రతినిధి సంతృప్తిని వ్యక్తపరిచారు. ఎలాంటి ఆందోళనలు ప్రారంభించవద్దని పనివారికి విజ్ఞప్తి చేశారు. ఒకటి రెండు రోజులలో యావత్తు సమస్య పరిష్కారం కావాలని, దీపావళికి ముందుగా పనివారికి చెప్పుకొదగిన బోనసు లభిస్తుందని అన్నారు. అక్టోబరు 15 లేక 16 లలోగా చెల్లించడం జరుగవచ్చన్నారు.

ఏడు మిల్లులు అయిదు శాతం చెల్లించగల స్థితిలోను, రెండు మిల్లులు ఆరు శాతం చెల్లించగల స్థితిలోను, మిగతా మిల్లులు ఎనిమిది ఒకటి బై మూడు శాతం చెల్లించగల స్థితిలోను ఉన్నాయని ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

శ్రీనివాస్ ట్రేడింగ్ కార్పొరేషన్

(రిజిస్టర్డు) తణుకు.
సాహిత్య పోటీ నెం 26

(1) పాపిరేడుని (2) అహంకారుడు (3) బాపు (4) ఆదర్శం (5) వివాహ (6) బ్రతుకులు (7) చిత్ర

గంటల పంచాంగం

విరోధికృత్ సం. ఆశ్వయుజ బ. నవమి 1971వ సం. అక్టోబర్ 12 మంగళవారం సూ: బ. నవమి : రా 12.01, పుష్యమి : 24.00, వర్జ్యం : ప. 1.28 మొదలు 3.10 వరకు.

1971వ సం. అక్టోబర్ 13 బుధవారం ఖుధ: బ. దశమి: రా. 1.33, పుష్యమి : ఉ. 6.32, వర్జ్యం : రా. 8.30 మొదలు 10.15 వరకు.

ఆంధ్రపత్రిక

ఒకులేయివి యొవరించిన
నరవర యిత్రియుమా తన మనంబువకను దా
కొలుంకునవి సేయుకునికి
కాయలుకుమ నరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ విరోధికృత్ సం. ఆశ్వయుజ బ. నవమి
మంగళవారం

కొత్త కాంగ్రెసు ఎ. ఐ. సి. సి.

కొత్త కాంగ్రెసు ఏ.ఐ.సి.సి. సమావేశాలు ముగిసాయి. మూడు రోజులపాటు జరిగిన ఈ సమావేశాలలో జరిగిన చర్చలు, వాని వైనం గురించి ఏమి చెప్పవలసిన పనిలేదు. కాని ఆ నేసిన తీర్మానాలలో, ఆమోదించిన పత్రాలలో క్రొత్త ఏమన్నా ఉన్నదా అన్నదే విచార్యంగా ఉంది. ముఖ్యంగా రష్యా–భారత్ ఒప్పందంపై తీర్మానంలో గాని, లేక దానిపై జరిగిన చర్చలో గాని, దేశంలో ఆ ఒప్పందాన్ని గురించి జరుగుతున్న విమర్శలకు సమాధానం కన్పించలేదు. ఆ చర్చలో ఉద్దాటనలు తప్ప వివరణలు లేవు. విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్, అయిన్నా, అన్నివిషయాలు–ఆ ఒప్పందానికి సంబంధించి వివరిస్తే మేలు అనుకుంటే, ఆయన ప్రసంగం దేశంలో కొత్త వివాదాన్ని లేవదీసింది. ఆయన ప్రసంగం లోని భాగాలను అటు కమ్యూనిస్టులు విమర్శించారు; ఇటు జన సంఘం వారు ఖండించారు. ఇంకా ఇతర పార్టీలు విమర్శిస్తున్నాయి. దీనికి తోడు ఆల్జీరియాలో శ్రీ కోసిగిన్ పర్యటన అనంతరం వెలువడిన సమిష్టి ప్రకటన ఇంకో కొత్త పరిణామాన్ని తెచ్చి పెట్టింది. ఈ విషయం కొత్త కాంగ్రెసు ఏ.ఐ.సి.సి.లో ప్రసంగింపబడనే లేదు. ఇట్లా రష్యా–భారత్ ఒప్పందం, తక్కిన అందులోని విషయాలను గురించి ఎట్లా ఉన్నప్పటికీ–బంగ్లాదేశ్ విషయంలో మాత్రం కొత్త తగాదాలను తెచ్చిపెట్టడమే గాక, ఆ ఒప్పందాన్ని గురించి విషయాలను మరింత గాఢాంధకారమయం చేసిందేగాని, వెలుగును మాత్రం ప్రసరించలేక పోయింది.

ఒకదేశం వ్యవహారాలలో ఇంకో దేశం కల్పించుకొనడం అన్నది ఈ కాలంలో ఎక్కడో తప్ప తరచుగా జరగడంలేదు. అయితే అగ్రరాజ్యాలు ఆయా రాజ్యాల విధానాలను తాము చెప్పినట్లు రూపొందించబడటానికి అనేక రకాలైన పద్ధతులను అనుసరిస్తున్నాయి. అందువల్ల భారత దేశం విధానాలలో గాని, లేక భారత దేశం చేసుకునే నిర్ణయాలలో గాని ఒకరి ప్రమేయాన్ని సహించము మొదలైన ప్రకటనలవల్ల ఆత్మతృప్తి అయితేకలగవచ్చుగాని, దేశంలో బలిసిన అనుమానాలుమాత్రం తీరలేదు. పైగా బంగ్లాదేశ్, అబంగ్లాదేశ్‌ను గుర్తించడం మొదలైన ప్రశ్నలు వచ్చినప్పుడు, కొత్త కాంగ్రెసు నాయకులు సమయం వచ్చినప్పుడు ఆ గుర్తింపు జరుగుతుందని అంటూ ఉండేవాళ్ళు. ఇప్పుడు ఆ రకమైన భాషణ అంతగా వినిపించడం లేదు. కాని ప్రధానమంత్రి బంగ్లాదేశ్ విషయంలో సరియైన నిర్ణయం జరుగుతుందని, దేశం లంచమన్నల్ ఏర్పడే పరిస్థితులకు సిద్ధంగా ఉండవలసిందని అన్నారు. అంతేగాని ఆ నిర్ణయం స్వరూపం ఎట్లా ఉంటుందో సూచించలేదు.

ఇది అంతా కూడా జంగ్లా వ్యవహారాన్ని మరింత చీకటిలో నడిపేస్తున్నది. ఆశను తేలుతున్నది; నిరాశను కలిగిస్తున్నది. ఈ ఆశ, నిరాశల సమ్మిశ్రణము, వాని వల్ల సంభావం అయ్యే అయోమయ స్థితి కొత్త కాంగ్రెసు ఏ.ఐ.సి.సి.లో సాగిన ఆర్థిక వ్యవహారాల చర్చలలో కూడా ద్యోతకం అయినాయి. దేశంలో ధరలు పెరిగిపోయినాయి. ప్రజలకు అవసరమైన అవసర వస్తువుల చిల్లర ధరలు 15 శాతం పెరిగినట్లు కొందరు చెబుతున్నారు. పరిశ్రమలలో ఉత్పత్తి తగ్గింది. రాష్ట్రాలలో అనావృష్టివల్ల, వరదలవల్ల అనేక కోట్ల రూపాయల నష్టం సంభవించింది. దీనికితోడు ద్రవ్యాధారాల సమస్య ఒకటి ఏర్పడింది. ఇన్ని విపరీత పరిస్థితులు ఆక్కడ ఉన్నప్పుడు నిరుద్యోగ సమస్యను గురించిన విచారణ్ణే కుదరదు. ఇవి అన్నీ ఇప్పుడు ఆర్థిక రంగంలో దేశం ఎదుర్కొంటున్న సమస్యలు. వీనిని గురించి ఈ కొత్త కాంగ్రెసు ఏ. ఐ. సి. సి. సభల్లో చెప్పుకోతగిన చర్చగాని, పరిశీలనగాని జరగలేదు. సుబ్రహ్మణ్యం పత్రాన్ని గురించి వచ్చిన విమర్శలు అంతా చూచే ఉంటారు. ఆ నివేదికలలో అవసరమైనవి తప్ప, అనవసరమైనవి అన్నీ ఉండటంవల్లనే ఆ విమర్శ అచ్చట వెలయించబడింది.

అసలు ఇప్పుడు కొత్తకాంగ్రెసు ఆలోచించుకోవలసిన విషయం అంతరంగిక వ్యవహారాలకు సంబంధించి రెండే ముఖ్యమైన విషయాలు కన్పిస్తున్నాయి. ఈ కొత్త కాంగ్రెసు చెబుతున్న ప్రగతిశీల విధానాలు, చర్యలు రెండు సంవత్సరాలుగా అమలు జరుగుతున్నాయి. వాని వలన దేశంలో వస్తూత్పత్తికి, ప్రజల జీవన సమాధానాలు మెరుగు కావడానికి కలిగిన ప్రోద్బలం ఏమిటి? దేశంలో శాంతి భద్రతలను ఎంతవరకు సంరక్షించడం జరిగింది? ఈ శాంతి భద్రతలకు, అభివృద్ధి వ్యవహారానికి సన్నిహిత సంబంధం ఉంది. మరి ఈ విషయాలను గురించి సుష్టు అయిన చర్చ జరగవలసిన అవసరం ఉన్నదా లేదా? అటువంటిదేమి జరగలేదు. పైగా ఆ ప్రగతిశీలం ఏమో అయిపోతున్నదని, దాని నుంచి తప్పితే ఏమో చేస్తామని ప్రసంగాలు పెచ్చరిల్లాయి. ఇటువంటి వ్యామోహాలు ఉండటం సరసమే గాని, అది వ్యసనం క్రింద మాత్రం మారకూడదు. ఇప్పుడు మన దేశంలో ఇదో వ్యసనం క్రింద మారినట్లు కన్పిస్తూ ఉంది.

వీటి అన్నింటికి తోడు మళ్లీ విప్లవం హెచ్చరికలు వినవస్తున్నాయి. ఇటీవల తమిళనాడులో ఒకచోట మాట్లాడుతూ శ్రీ సుబ్రహ్మణ్యం ఇటువంటి హెచ్చరికలో కూడిన ఉపన్యాసం ఒకటి ఇచ్చారు. లోకసభ పూర్వం ఎన్నికలకు పూర్వం ఇటువంటి హెచ్చరికలతో ఉపన్యాసాలు తరచు వినవస్తూ ఉండేవి. ఇప్పుడు తిరిగి ఎన్నికలు దగ్గరపడటంవల్ల ఈ రకం ప్రసంగాలు, హెచ్చరికలు వినవస్తున్నాయి అనిపిస్తుంది. అయితే ఇటువంటిహెచ్చరికలవల్ల ఈ కొత్త కాంగ్రెసు నాయకుల ఆలోచనలలోని అవ్యవస్థ తెలిసినంతగావారి హృదయ దౌర్బల్యం, కార్యకారిత్వం వ్యర్థం కావడంలేదు. ఈ విషయాన్ని వారు గ్రహించకపోవడం నిజంగా విచారాన్ని కలిగిస్తుంది. ఒక విశిష్టమైన జాతీయ సమైక్యత, అందరు తగిన కార్యక్రమం లేకపోవడంవలన సంభవించే వైక్లవ్యం ఇట్లాగే రోపం చేసి ఆసిద్ధాంతాలు పనిచేయక పోవడంవల్ల దేశంలోని పరిస్థితులు అసు నిందించి లాభంలేదు.

కొత్తకాంగ్రెసు నాయకత్వం పట్ల సభ్యుల అసంతృప్తి: ఎ.ఐ.సి.సి.లో వ్యక్తమైనతీరు

హైదరాబాద్, అక్టోబరు 11—ఎన్నికల ఆర్థిక విధానాలను పరిశీలించాలని ప్రతిపక్షాలు పార్టీ నిబంధనల అమలులో పార్టీ నాయకులు తమకిని పెద్దలకోసం కొత్తకాంగ్రెసు ఎ. ఐ. సి. సి. సంఘ సమావేశాలు ముగియుటకు ముగిశాయి.

పార్టీ శాసనసభ ఎన్నికలలో పార్టీ అనుసరించవలసిన మార్గదర్శక సూత్రాలను నిర్వచించటానికి రాజకీయ ఆర్థిక అంశాలపై సుదీర్ఘంగా యీ ఎ. ఐ. సి. సి లో చర్చ జరుగవలసి ఉన్నప్పటికీ, పార్టీ కేంద్ర ఎన్నికల సంఘం అభ్యర్థుల్ని స్థానం సంపాదించిన శ్రీ చంద్రశేఖర్‌పై నలికుల దృష్టి కేంద్రీకృతమైంది.

ఆయనను ఎన్నికల సంఘంలోకి రానివ్వకుండా చేయాలని పార్టీ నాయకత్వం ఎంతగా కృషి చేసినా ఆయన యీ సభ్యత్వానికై జరిగిన ఎన్నికలో గెలుపొందారు.

సమావేశంలో జరిగిన చర్చలో పలువురు సభ్యులు పార్టీ ఇంకా విప్లవాత్మక విధానాలు అనుసరించాలని గట్టిగా కోరారు. పార్టీ విధానాలను అమలు చేయటంలో మందకొడితనాన్ని నిరసించారు. ప్రజలలో రాజకీయ చైతన్యం చాలా ఎక్కువగా ఉన్నదనీ, ఎలా జరిగితే అలాగే జరుగుతుందనితే అని ఉదాసీనంగా ఉండరనీ, తన కార్యక్రమాల ద్వారానే ప్రజలలో కాంగ్రెసు పట్ల పలుకుబడి సంపాదించటానికి వీలు కలుగుతుందనీ వారు అన్నారు.

పార్టీకి ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కొనాలనీ దానికి సభ్యులు సిద్ధంగా ఉండాలనీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పార్టీ కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్‌ల సభ్యులను కోరారు. లోకసభ మధ్యంతరఎన్నికల ఫలితాలను చూసి సభ్యులు భరోసాతో ఉండరాదని వారు హెచ్చరించారు.

చర్చలో జరిగిన అంశాలపై సభ్యులలో విభేదాలు కన్పించలేదు. భారత్ రష్యా ఒప్పందం అయినా, ఆర్థిక విధానాలైన మొత్తం మీద అన్ని అంశాలపైనను ప్రసంగాల దోరణి ఒకే రకంగా సాగింది కాని చర్చలో విప్లవవాదుల కంటాలు ప్రముఖంగా వినిపించాయి.

విధానాలను మందకొడిగా అమలు జరుపటం, ప్రభుత్వం విధానాలపై విశ్వాసం అధికారుల దోరణిపై సభ్యులు తీవ్రంగా విమర్శించారు. అధికారులపై విమర్శలకు శ్రీ కె.డి. మాలవ్యా మార్గదర్శకత్వం వహిస్తూ యీ అధికారుల బృందాన్ని సంస్కరించాలనీ, లేదా వీరిని శిక్షించాలనీ గట్టిగా కోరారు. ఇదే దోరణిని పార్టీ కార్యదర్శి శ్రీ శంకర్ దయాల్‌శర్మ కూడా అనుసరించారు. కాని ఆయన తాము చెప్పదలచినది సరళంగా చెప్పారు.

ఎ. ఐ. సి. సి.లో పదేపదే వినిపించిన అంశాలు బంగ్లాదేశ్ సమస్య, శరణార్థుల రాక. ప్రపంచ నాయకులతోను, సమితిలో వివిధ దేశాల ప్రతినిధులతోనూ తాము జరిపిన చర్చలను గురించి పార్టీ విధాన నిర్ణయిక సంఘమైన ఎ. ఐ. సి. సి. లో విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ వివరించారు.

భారత, రష్యా ఒప్పందాన్ని ఆయన గట్టిగా సమర్థించారు. తూర్పు బెంగాల్‌లో పాకిస్తాన్ సైనిక నాయకులు ఒక రాజకీయ పరిష్కార మార్గాన్ని కనుగొనక తప్పదని ఆయన అన్నారు స్వతంత్ర బంగ్లాదేశ్ ఏర్పడటమో, లేదా పాకిస్తాన్‌లోనే అత్యంత స్వయంస్వతంత్ర ప్రతిపత్తిగల బంగ్లాదేశ్ ఏర్పడటమో జరిగి తీరాలని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయాన్ని బంగ్లాదేశ్ ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులే నిర్ణయించాలనే శ్రీ స్వరణ్ అన్నారు.

పాకిస్తాన్ తన సిబ్బ దోరణిలో గనుక భారత్‌పై దురాక్రమణకు దిగటానికి సాహసిస్తే మన రక్షణ దళాలు మన భూభాగాన్ని రక్షించుకోవటమే గాక పాకిస్తాన్ దళాలను ఆ దేశంలోకి తరిమి కొట్టగలవని రక్షణ మంత్రి శ్రీ జగ్జీవన్‌రాం నిస్సంశయంగా ఇచ్చలంగా చెప్పారు.

కొన్ని రాష్ట్రాలలో అకస్మాత్తుగా తాత్కాలిక సంఘాలను వేయటంపై సభ్యులలో గలిగిన అసంతృప్తి కొన్ని ప్రసంగాలలో కనిపించింది.

శ్రీ చంద్రశేఖర్ ఎన్నికల సంఘంలోస్థానం లభించటమే కాక, పార్టీలో మి విప్లవవాదుల కృషికి మరొక విజయం లభించింది. ప్రభుత్వ రంగంలోని సంస్థల కార్యకలాపాల పరిశీలనకు ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని శ్రీ కృష్ణకాంత్ ప్రతిపాదించిన అధికార తీర్మానాన్ని అధిష్టాన వర్గం ఆమోదించటమే లూ విజయం.

పార్టీలోని నాయకత్వం కొన్ని అంశాలపై అనుసరిస్తున్న వైఖరి పట్ల సభ్యుల అసంతృప్తి వలనను, శ్రీ చంద్రశేఖర్ ఒక స్వతంత్ర విధానానికి ప్రతినిధిగాను కనబడటం తోడుగా అయినందుకు కేంద్ర ఎన్నికల సంఘంలో స్థానం లభించినట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

ఇటీవల మూడు రాష్ట్రాలలో పార్టీ తాత్కాలిక సంఘాలను ఏర్పాటు చేసినప్పుడు వాటిలో నియమించిన సభ్యుల వివరాలను ఎ. ఐ. సి. సి. లో ఆమోదిస్తే కనిపించింది. ఆ రాష్ట్రాలలోని సంఘాల కూటాలు ఏవే వారికి యీ తాత్కాలిక సంఘాలల్లో స్థానం లభించినట్లు పలువురు సభ్యులు భావిస్తున్నారు.

పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి జరిగిన ఎన్నికలో మొదటి లెక్కింపులో కనబడిన వోట్లలోనే 3.38 శాతం వోట్లు తక్కువ వచ్చాయి. ఆయన ఆశించిన లెక్కింపులో అధిస్థానం వర్గం వారి అభ్యర్థి అయిన శ్రీ కాంతి లాల్ భిండీయూకు వోటు వేశారు.

శ్రీ చంద్రశేఖర్‌కు లభించిన వోట్లు ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కేరళ, అస్సాం, ఒరిస్సా, హర్యానా, పంజాబ్, తమిళనాడు, కాశ్మీరు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలనుండి వచ్చాయట. వీటిలో ఉత్తరప్రదేశ్‌నుండి ఎక్కువ వోట్లు వచ్చాయట. అక్కడ నిర్వాటు చేసిన తాత్కాలిక సంఘం వివరాలు సభ్యులలో కనబడిన అసంతృప్తి దీనికి కారణమని తెలుస్తున్నది.

కర్నూలు జిల్లాలో వ్యవసాయ పథకాలు

డైరెక్టరు శ్రీ సుబ్రహ్మణ్యం పరిశీలన

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, అక్టోబరు 10: కర్నూలు నందికొట్కూరు బ్లాకులలో పెక్కువంటలు వేయడంపై వ్యవసాయ పథకాలు, ప్రత్తి అభివృద్ధి పథకాల అమలు విషయం కర్నూలు జిల్లా కలెక్టరు శ్రీ డి. అరోరాతో వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం చర్చించారు. జిల్లాలో వ్యవసాయ పథకాలను శ్రీ సుబ్రహ్మణ్యం తనిఖీ చేశారు.

జిల్లా అధికారులతో చర్చించిన మీదట యితర జిల్లాలనుండి అవసరమైన మైనర్ ప్రైయర్ల కోసం అక్కడికక్కడ ఉత్తర్వులు చేశారు.

స్వల్పకాలిక ఋణాల క్రింద మొదటి కిస్తీగా రు 2.5 లక్షలు మంజూరు చేశారు. ధాన్యంపండించే భూములలో జూన్‌లో వచ్చి లొట్టి పైరులు వేసే విషయంకూడా చర్చించారు.

జూన్‌లో లేదా జూలై మొదట్లో త్వరగా సాగు చేయడానికి వీలు కలిగించే పథకం రూపొందిస్తే ఆర్థిక సహాయం సమకూర్చే విషయం వాగ్దానం చేశారు.

ఎమ్మిగనూరులో పీబలెండు ప్రత్తిపైరు డైరెక్టరు చూచారు.

నందికొట్కూరు తాలూకాలో తంగడించే విత్తన అభివృద్ధి క్షేత్రాన్ని కూడా ఆయన సందర్శించారు.

కేలప్పన్ మృతికి శ్రీ రంగా సంతాపం

నెల్లూరు, అక్టోబర్ 11: శ్రీ కేలప్పన్ మృతికి స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ ఎన్. జి. రంగా తమ సంతాపం వ్యక్తపరిచారు.

తెలుగు టైప్‌రైటింగ్ పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, అక్టోబరు 11: గత జూలై సెప్టెంబరులో జరిగిన టైపు పరీక్ష తాలూకు రిజల్ట్ ప్రాక్టికల్ పరీక్షలలో కృతార్థులైన అభ్యర్థుల నెంబర్లు:

లోయర్ గ్రేడ్

ఫస్ట్ క్లాస్

మచిలీపట్నం : 49 మాత్రం.
హైదరాబాదు : 152 మాత్రం
అదిలాబాదు : 236 మాత్రం.

సెకండ్ క్లాస్

శ్రీకాకుళం: 1 2 4 5 6 8 9 10 11 12.
విశాఖపట్నం: 13 14 15 16 17 18 20 21 22 23 24.
కాకినాడ: 25 26 27 28 29 30 31 32 33 34 35 36.
ఏలూరు: 37 38 39 40 41 43 44 45 46 47 48.
మచిలీపట్నం: 50 51 52 53 54 55 56 57 58 59 60.
గుంటూరు: 61 62 63 64 65 67 68 69 70 71 72.
ఒంగోలు: 73 74 75 76 77 78 79 80 81 82 83.
నెల్లూరు: 84 85 87 88 89 91 92 93 94 95 95—ఎ
కర్నూలు: 96 98 99 100 01 02 03 04 05 06.
అనంతపూర్: 107 08 09 10 12 13 14 15 16 17 18 19
కడప: 120 21 22 23 24 26 28 29 31.
చిత్తూరు: 132 33 34 35 36 38 39 40 41 42 43 44.
హైదరాబాదు: 145 46 47 48 49 50 51 53 55 202 22 26 (డిసెంబర్ 1970).
వరంగల్లు: 157 58 59 60 61 62 63 64 65 67 68.
కరీంనగర్: 169 70 71 73 74 75 77 78 79 81.
మహబూబ్‌నగర్: 183 84 85 86 87 88 90 91 92 93 94.
నల్గొండ: 195 96 97 98 99 200 01 02 03 04 05.
ఖమ్మం: 207 08 09 11 12 13 14 16 17 18.
సంగారెడ్డి: 220 21 22 23 24 25 26 27 28 29 30.
అదిలాబాదు: 231 34 35 37 38 39 41.

హయ్యర్ గ్రేడ్

ఫస్ట్ క్లాస్:- ఎవరూ పాస్ కాలేదు

సెకండ్ క్లాస్

శ్రీకాకుళం: 242 242—ఎ
విశాఖపట్నం: 243 244 245 246 247.
కాకినాడ: 248 మాత్రం.
ఒంగోలు: 249 మాత్రం.
నెల్లూరు. 250 51 52.
కర్నూలు: 254 255.
అనంతపూరు: 256 257.
చిత్తూరు: 258 259 260 262.
వరంగల్లు: 263 263—బి.
కరీంనగర్: 264 65—ఎ 65—బి.
మహబూబ్‌నగర్: 267 68 68—ఎ 68—బి. 68—సి.
ఖమ్మం: 218—ఎ 218—డి.

రేపు అభివృద్ధి కార్యక్రమం పూర్తి అయినప్పుడు మద్రాసు రేవుకు రావటానికి సిద్ధంగా ఉన్న షిప్పింగ్ కార్పొరేషన్‌వారి టాంకర్ "ఎం. టి. జవహర్‌లాల్ నెహ్రూ" దీని వాహకశక్తి 88 వేల డి. డబ్ల్యు. టి.

షిప్పింగ్ కార్పొరేషన్ పదేళ్ల ప్రశంసనీయమైన ప్రగతి

ప్రభుత్వ రంగంలో లాభాలను ఆర్జిస్తున్న కొద్దివంద్లలో ఒకటైన షిప్పింగ్‌కార్పొరేషన్ దినదినాభివృద్ధి అవుతూ 1970 ఫిబ్రవరిలో మిలియన్ డి. డబ్ల్యు. టి. పాడ్డు అధిగమించి ప్రపంచంలో పదిహేను పెద్ద షిప్పింగ్ సంస్థలలో నొకటిగా రూపొందింది. ఇంతవరకు ఇచ్చిన అర్థర్లు ఆధారంగా 1974 అంతానికి టన్నేజి రెండు మిలియన్ డి. డబ్ల్యు. టి. దాటనున్నది. అదనపు అర్థర్లకు సంబంధించిన రాయబారాలు సఫలం అయితే 1975—76 లో టన్నేజి మూడు మిలియనుల మెట్టు కూడా దాటుతుంది.

1970—71 సంవత్సరం షిప్పింగ్ కార్పొరేషన్‌కు ప్రముఖమైన సంవత్సరం అని చెప్పవచ్చు. ఈ సంవత్సరంలో కార్పొరేషన్ అనేక విజయాలను సాధించింది. ఆ క్రితం సంవత్సరం టన్నేజి 2.29 లక్షల డి. డబ్ల్యు. టి. కాగా 2.95 లక్షల టన్నులు పెరిగి మొత్తం టన్నేజి 13.68 లక్షల టన్నులు అయింది. మొత్తం అర్జన,మొత్తం లాభం, నికరలాభం గతంలో కన్న అధికంగా వుంది. మొత్తం అర్జన ఆక్రితం సంవత్సరం కన్న 22.5 శాతం అధికంగా రు. 65 కోట్ల 84 లక్షలుగాను మొత్తం లాభం 26.3 పెరుగుదలతో రు. 16 కోట్ల 71 లక్షలుగాను వుంది. నికరలాభం 25.4 శాతం పెరుగుదలతో రు. 691 లక్షలు అయింది.

ప్రస్తుత రూపంలో కార్పొరేషన్ 1971 అక్టోబరు 2వ నదవ వార్షికోత్సవం జరుపుకుంది. ఈ పదేళ్లను కార్పొరేషన్‌కు సర్వతోముఖాభివృద్ధి దశాబ్దం అని చెప్పవచ్చును. ఈ సమయంలో షిప్పింగ్ కార్పొరేషన్ భారత షిప్పింగ్ పరిశ్రమలో ప్రముఖ స్థానాన్ని సంపాదించుకున్నది. ఈ దశాబ్దంలో షిప్పింగ్ కార్పొరేషన్ సామర్థ్యం 19 నుంచి 78కి టన్నేజి 1.94 లక్షల డి. డబ్ల్యు. టి. నుండి 13.68 లక్షల డి. డబ్ల్యు. టి.కి పెరిగింది. టన్నేజి ఈ దశాబ్దంలో 605 శాతం అభివృద్ధి అయింది. ఇతర భారతీయ కంపెనీల పనితీరు అభివృద్ధి 124 శాతం మాత్రమే.

భారత అంతర్జాతీయ వ్యాపారంలో మార్పులకు అనుగుణముగా సామర్థ్యం పరంగా వైవిధ్యం సాధించబడింది. 1961—62 లో కార్పొరేషన్‌కు 8 కార్గో లైనరు సర్వీసులు మాత్రం వుండేవి. ఇప్పుడు అయిదు ఖండాలలోని 58 దేశాలకు సరుకు రవాణా సర్వీసులు 21కి పెరుగుతున్నది. పశ్చిమ ఆసియా, ఆస్ట్రేలియా, మారిషస్, తూర్పు ఆఫ్రికాలకు భారతీయ ఎగుమతులను ప్రోత్సహించటానికిగాను ఆరు ప్రత్యేక సర్వీసులను నిర్వహించింది.

నౌకా ధనం రు. 23 కోట్ల 45 లక్షలు స్థిరంగా వుంటూనే షిప్పింగ్ కార్పొరేషన్ ప్రతి సంవత్సరం లాభాలు గడిస్తూ పదేళ్లలో మొత్తం రు. 34 కోట్ల 74 లక్షలు లాభం ఆర్జించింది. 1961 మార్చిలో రు. 127 లక్షలుగా వుంటున్నది. రిజర్వులు 1971 మార్చికి రు. 30 కోట్ల 95లక్షలు అయ్యాయి. విస్తరణ కార్యక్రమానికి పెట్టుబడి చాలా వరకు అంతరంగిక వనరుల ద్వారానే సమకూర్చబడింది. రు 175.19కోట్ల పెట్టుబడి వ్యయంలో స్వార్జిత పెట్టుబడి రు. 65.42 కోట్ల వరకు వుంది. ఈ సంవత్సరం మార్చి అంతానికి ఇది 37.3 శాతం అవుతుంది.

1970—71 లో 2.95 లక్షల డి. డబ్ల్యు. టి. వాహకశక్తి కల్గిన 6 నౌకలు, నౌకాదళమునకు చేర్చబడినాయి. ఈ సంవత్సరం మూడు సరుకుల పోడుకు చేరినప్పటికీ నౌకాదళములో వైవిధ్యం సాధించే కార్యక్రమం కొనసాగుతూనే వున్నది. మొత్తం టన్నేజిలో ఏనుకు రవాణా పోడు భాగం గత సంవత్సరాంతంలోని 53 శాతం నుండి ఈ సంవత్సరాంతానికి 44 శాతానికి తగ్గింది.

ప్రస్తుతం 10.62 డి. డబ్ల్యు. టి. వాహకశక్తి గల్గిన 32 నౌకలకు అర్థరు ఇవ్వబడింది. 1971 లో ఇంతవరకు 5.95 లక్షల టన్నుల వాహకశక్తి గల నౌకలకు అర్థరు ఇచ్చి వుంది. సంవత్సరంలోను ఇంత పెద్ద అర్థరు ఇచ్చి వుండదు... పోర్టియా, బరవుని రిఫైనరీలకు, నూనె ఉత్పత్తుల కోస్తా రవాణా నిమిత్తం టాంకర్లతో నూనె తరికొన్ని నౌకల కోసం రాయబారాలు నడుస్తున్నాయి. ఈ సంవత్సరంలోపు వీలు అయితే 1975—76లో మొత్తం టన్నేజి మూడు మిలియన్ డి. డబ్ల్యు. టి. మెట్టు దాటవచ్చును. షిప్పింగ్ కార్పొరేషన్ 126,000 డి. డబ్ల్యు. టి. బల్కుకారియర్‌కు అర్థరు చేసి కంట్రాక్టు కూడా సంతకం చేసింది. ఇంతవరకు భారతీయ షిప్పింగ్ కంపెనీ ఏదీ ఇంత పెద్ద నౌకకు అర్థరు ఇవ్వలేదు.

కార్పొరేషన్ దశాబ్దంలో సాధించిన అభివృద్ధిని సాధించగల్గిందంటే సమర్థవంతమైన కృషి, ఉద్యోగులు యాజమాన్య మధ్య సామరస్యం కారణం అని చెప్పక తప్పదు. ఉద్యోగుల సంక్షేమం కోసం యాజమాన్యం తన కృషిని కొనసాగిస్తూనే వుంది. 1971 లో తీవ్ర సిబ్బందితో కుమార్చుకున్న నాలుగేళ్ల ఒప్పందం ఫలితంగా ఉద్యోగులకు లభించే సౌకర్యాలు మరింత సరళం చేయబడినాయి. ఎగ్జిక్యూటివుల సేవా పరిస్థితులు కూడా మెరుగు చేయబడినాయి. బొంబాయి, కలకత్తా నగరాలలో స్వంత ఇళ్లను కొనుక్కొనటానికి వీలుగా ఒక ఆకర్షణీయమైన పథకం ప్రవేశపెట్టబడింది. దీని క్రింద ఉద్యోగులకు ఉదారంగా ఋణ సహాయం లభిస్తుంది.

ప్రసంగం— ప్రవేటు రంగం కాని,ప్రభుత్వ రంగం గాని— లయినా విజయవంతం కావాలంటే సమర్థవంతమైన యాజమాన్యం, పటిష్టమైన వ్యవస్థ అవసరం, శ్రీ సి. పి. ప్రభుత్వ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టరుగా వుంటూ వున్న షిప్పింగ్ కార్పొరేషన్‌కు ఆ లోపం లేకుండా పోయింది. అందువలనే కార్పొరేషన్ ప్రపంచంలోని అగ్రశ్రేణి షిప్పింగ్ వ్యవస్థలలో ఒకటిగా వుండడమే గాక, అమూల్యమైన విదేశీ ద్రవ్యమును సంపాదిస్తూ ప్రభుత్వరంగంలో లాభాలు గడించే కొద్ది సంస్థలలో ఒకటని అనిపించుకోగలిగింది.

చార్మినార్ వద్ద కుతుబ్‌షాహి కాలంనాటి పురాతన మసీదు

హైదరాబాద్, అక్టోబరు 11- చార్మినార్‌కు సుమారు రెండు ఫర్లాంగుల దూరంలోని కుర్మట్టా ప్రాంతంలో పురాతన మసీదు శిథిలాలు బయటపడ్డాయి. శాలివారు త్రవ్వకాలు జరిపారు. ఈ మసీదు హైదరాబాద్ నగర నిర్మాత అయిన ముల్లా మహమ్మద్ కులీ షా కాలంలో నిర్మితమైనట్లు భావిస్తున్నారు.

ఈ త్రవ్వకాలను గురించి లా డైరెక్టరు డాక్టరు మహమ్మద్ అబ్దుల్ మజీద్‌ల్లాఖాన్ వివరిస్తూ, వారు పలు కుర్మట్టాలోని ఒక పాత ప్రాంగణంలో సొరంగం ఏర్పడినట్లు తమకు సమాచారం అందింది. తాము అక్కడికి వెళ్లి ఎంతో కష్టంమీద సొరంగాన్ని, బాగుకు మీటరు లోనికి ప్రవేశించాము. గోడలు తమకు కనుపించాయి. వీటి పొడవు 6.92 మీటర్లు, వెడల్పు 96 సెంటీమీటర్లుగా వున్నట్లు ప్రవేశించినవి అయిన తెలిసింది.

ఆ భవనానికి నాలుగువైపుల స్థంభాలున్నాయి. పైకప్పు ఉన్నది. పైకప్పు మధ్యలో కుతుబ్ షాహీకాలానికి శిల్పంపోలి తామర పెద్దగల శిల్పం కన్పించింది అయిన పరిశీలించారు. మసీదు లోపలిభాగం పూర్తిగా చిత్ర పదారంలో నిండి వున్నందున దాని తీరులో జరగకపోవడానికి,అభివృద్ధి సాధనకలాపం ప్రజల జీవితాన్ని మెరుగుపరచనిలసిందిపోయి, భారాపరాం చేస్తూ ఉండటానికి, ఇంతకంటే వేరే కారణం ఏమీ కన్పించదు. దేశంయొక్క అభ్యుదయం దేశంలోనున్న పరిస్థితులకు అనుగుణమైన ఆలోచనలు చేయడంమీద ఆధారపడిఉంటుంది గాని, వాని మీద ఎప్పటివో సిద్ధాంతాలు ఆధ్యారోపం చేసి ఆసిద్ధాంతాలుపనిచేయక పోవడంవల్ల దేశంలోని పరిస్థితులు అసు నిందించి లాభంలేదు.

ఫలితం

నూతన వ్యవహారాలకు:—అక్టోబరు 12 మంగళవారం—తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిది. 13 బుధవారం—తిథి మంచిది. ఉదయం గం. 6—32 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు.

ప్రయాణాలకు:—అక్టోబరు 12 మంగళవారం—తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిది. (వజ్రమాసయోగం మంచిది) 13బుధవారం—తిథి మంచిది. ఉదయంగం. 6.32 వరకు నక్షత్రం మంచిది (మాళంగయోగం మంచిది) తరువాత మంచిదికాదు (రాక్షసయోగం మంచిదికాదు)

(పిల్లలను, దుర్ముహూర్తమును గమనించగలరు)

జన్మదినఫలం:—అక్టోబరు 12—ఈ సంవత్సరం సృష్టి వ్యాపారాల్లో మీరు క్రమాభివృద్ధిని సాధించగలరు. మీరు యీ సంవత్సరం చేసే ప్రయత్నాలవల్ల ముమ్మందు కూడా ఉపయోగం ఉండి. ఉద్యోగంలో అనుకూలమైన మార్పులు వస్తాయి. ఆర్థిక వ్యవహారాలు యిదివరకటికంటె బాగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు మొత్తం మీద లాభిస్తాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కావచ్చును.

12-10-71 మంగ

పశ్చిమ గోదావరిలో కొబ్బరి మొక్కల పెంపకం

రహదార్ల ప్రక్కన పెంచడానికి జిల్లా పరిషత్ స్థాయి సంఘం ఆమోదం

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, అక్టోబరు 11: పశ్చిమగోదావరిలో జిల్లాపరిషత్ రహదార్ల ప్రక్కన కొబ్బరి మొదలైన ఫలవృక్షములు నాటి పెంపుదల దోసే పథకాన్నాకదాన్ని పరిషత్ ఆర్థికస్థాయీ సంఘంవారు ఆమోదించారు. జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్. ఎస్. గోవిందరాజన్ ప్రతిపాదించిన ఈ పథకం ప్రకారం, రహదార్లు అనుకూలమైన భాగములుగా విభజించి, ఆయా భాగములలో పంచాయతీలకుగాని, వ్యవసాయదార్లకుగాని, మొక్కలు నాటి పెంచడానికి అనుమతి ఇస్తారు. ఈ నిమిత్తం 10 వేల కొబ్బరి మొక్కలను పెంచుటకు నాలుగు మడిగా ఉపయోగించుటకు, గోవన్నపాలెం వ్యవసాయదార్ల తరిపీడు కేంద్రం వద్ద గల స్థలంలో కొంత భాగాన్ని ఇవ్వవలసినదిగా వ్యవసాయశాఖ డైరెక్టరును కోరారు. ప్రస్తుతం జరుగుబడుచున్న అభివృద్ధి పనులలో జిల్లా పరిషత్ పాటశాలలలో కొబ్బరి మొక్కలు నాటుటకు రు. 5 చేలు మంజూరు చేశారు. తణుకు శిశుమందిరం నిమిత్తం రు. 1 అక్షరాల చేసి, శ్రీ ఎల్మర్తి నారాయణరావుగారు నిర్మాణానికి ఇచ్చిన స్థలంలో ఒక భవనము నిర్మించేందుకు దానికి, జిల్లాపరిషత్, జిల్లా సంక్షేమ నిధి ఆర్థిక సహాయము చేయడానికి నిర్ణయించారు. పెరవలి సమితి అధ్యక్షులు శ్రీ ఎన్. మృత్యుంజయరావు, ప్రజల వద్దనుండి తాము రు. 10 చేలు విరాళం సమీకరించి ఇస్తామని వాగ్దానం చేశారు.

పాలకొల్లు సంక్షేమ స్టాలూ సంఘంవారు ఈ వారములో రు. 16650 ఖర్చు చేసి పాలకొల్లు వాడలను విద్యుద్దీకరణ చేసేటుకు తీర్మానించారు. ఈ శాఖవారి వద్ద ఖర్చుగాక ఉండిపోయిన లక్ష రూపాయలను ఇదివరకే విద్యుచ్ఛక్తి సరఫరాగల గ్రామములలో ఆ సౌకర్యం ఆ గ్రామ హరిజనవాడలకు విస్తరించడేయడానికి ఖర్చు చేయడానికి అనుమతిస్తూ పాలకొల్లు సంక్షేమ డైరెక్టరుగారు తెలియజేశారని కలెక్టరు తెలిపారు. రు. 38500 ఖర్చుచేసి అడంటు గ్రామాలలోని మాగాంటి అప్పలస్వామి హరిజన బాలికల వసతి గృహానికి భవనము నిర్మించడానికి తీర్మానించారు.

పాలకొల్లు పంచాయతీ సమితులలో రైతులకు ఎరువుల నిమిత్తము రు. 10 లక్షలు క్రమబద్ధీకరణ అవుపథములు కొనుక్కొనే నిమిత్తము రు. 50 చేలు స్వల్ప వాయిదాలపుల క్రింద ఇచ్చిన జిల్లా సాంద్ర వ్యవసాయ పథక నిర్వహణాధికారి చర్యకు ఆమోదించారు.

సమావేశాలకు పరిషద్ధ్యక్షులు శ్రీ అల్లూరి బాపినీడు హాజరయ్యారు. పరిషత్తు కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావు వివరాలను వివరించారు.

---:o:---

అనావృష్టి ప్రాంతాలకు ప్రభుత్వం సహాయం

ఉప ముఖ్యమంత్రి వివరణ

మహబూబ్‌నగర్, అక్టోబరు 11: అనావృష్టివల్ల సంభవించిన పరిస్థితిని ఎదుర్కొనడంలో ప్రజలకు అండదండలుగా ప్రభుత్వం నిలబడుతుందని ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి యిక్కడ పేర్కొన్నారు. జిల్లా పరిషత్ హాలులో అధికారుల అనధికార సమావేశంలో ఆయన ప్రసంగించారు.

ప్రజల అవసరాలను తీర్చడానికి ఆమోదించిన సహాయం చర్యలు ఉపకరించాయన్నారు.

జిల్లాలోని అనావృష్టి పరిస్థితులను ప్రభుత్వానికి నివేదిస్తామని, జిల్లాకు అవసరమైన నిధులు మంజూరు అయే విధంగా చూస్తామని అన్నారు. భూమిశిస్తు రెమిషన్ వివరములో ప్రభుత్వం ఉదారంగా రెమిషన్ యిస్తుందన్నారు. ఈ విషయమై ప్రతిపాదనలు పంపవలసిందిగా కలెక్టరును కోరారు. ఏనుకబడిన ప్రాంతాలు ఎక్కడ ఉన్నవాటి అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కంకణం కట్టుకొన్నారు అన్నారు.

జిల్లాకలెక్టరు శ్రీ కె. కె. రెడ్డి ఉపముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు. జిల్లా తీవ్ర అనావృష్టి పరిస్థితిని ఎదుర్కొంటున్నదన్నారు. పని పాటులు కల్పించడానికి రు. 75 లక్షలు కావలసి ఉందన్నారు. ఖరీఫ్ పంట పూర్తిగా దెబ్బతిన్నదని, రబి పంట వివరములో కూడా అంతగా ఆశ లేదని పరిషత్ అధ్యక్షులు పేర్కొన్నారు.

జిల్లాలో వెంకొన్ని అనావృష్టి పరిస్థితులను వివరిస్తూ సత్వర సహాయ చర్యలు కావాలని సమితి అధ్యక్షులు శాసన సభ్యులు కోరారు. ప్రస్తుతం గల చౌక దుకాణాలు చాలవని బావులు లోతు చేయడానికి యిచ్చే ఋణాలు చాలవని, పశువుల మేతకొరకు రైతులు గ్రామాలలో కూడా చౌక దుకాణాలు ప్రారంభించాలని శ్రీ బి. వరసింహారెడ్డి ఎం. ఎల్. ఎ. కోరారు. జిల్లా విస్తృతిని పరిగణనలోకి తీసుకుని విధులు విడుదల చేయవలసి శిస్తు రెమిషన్ యివ్వాలని శాసనసభ్యుడు శ్రీ పి. నరసిరెడ్డి కోరారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి యిక్కడకు రావడం యిదే ప్రథమం. జిల్లా కలెక్టరు శ్రీ ఎం. అనదుల్లాసంఖాన్, జిల్లా పరిషత్ అధికారులు అనధికారులు స్వాగతం చెప్పారు.

కోయిల్‌సాగర్, జడ్చర్లలను కూడా ఉపముఖ్యమంత్రి సందర్శించారు.



రైతులకు ఐ. సి. ఎఫ్. రైలు పెట్టెల ఎగుమతి

మద్రాస్, అక్టోబరు 10: మద్రాస్ రేవుపండి ఇరాన్ ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ తయారు చేసిన 28 ఆధునిక రైలు పెట్టెలు రవాణాతో 113 కోచీలకు ఫ్రెంచ్ రైల్వే అడ్మినిస్ట్రేషన్ ఇచ్చిన రు. 3.8 కోట్ల ఆర్డరు అర్హత అయింది. గత అక్టోబరు 6 న ప్రారంభమయిన ఐ. సి. ఎఫ్. కు ఈ ఆర్డరు లభించింది. స్వల్ప వ్యవధిలో ఫ్రెంచ్‌కు సమీపాలు పంపి, ఏ భాగాలు దేశంలో తయారు చేయవచ్చునో, వేటిని దిగుమతి చేసుకోవాలో నిర్ణయించి పని నిర్ణీత కాలంలో ముగించవలసి వచ్చింది.

ఐ. సి. ఎఫ్. చీఫ్ మెకానికల్ ఇంజినీరు శ్రీ ఎ. బాలకృష్ణన్, ఇతర అధికారులు శుక్రవారంనాడు పత్రికా ప్రతినిధులకు ఫ్రెంచ్‌కు రవాణా కానున్న రైలు కోచీలను చూపించారు. దేశంలో తయారు కాదగిన భాగాలను సేకరించడమే కష్టం అయిందనీ, కొన్ని భాగాల విషయంలో సన్నందార్థకు కష్టం అవసరమైనదనీ శ్రీ బాలకృష్ణన్ చెప్పారు.

అయినప్పటికీ రు. 1—47 కోట్ల విలువగల భాగాలను, ముడి వస్తువులను దిగుమతి చేసుకోవలసి వచ్చింది. వ్యవధి ఎక్కువగా ఉండిఉంటే దాదాపు అన్ని భాగాలను ఇక్కడే ఉత్పత్తి చేయవచ్చనీ, ఇందువలన ఈ ఎగుమతివలన లాభం అనేదాన్ని ఊహించలేమనీ అయన అన్నారు.

లాభం మాట ఎలా ఉన్నా ఈ కాంట్రాక్టు ద్వారా ఐ. సి. ఎఫ్ ఎగుమతి రంగంలో ముందడుగు వేయగలిగింది. 1970 నవంబరు ఐ. సి. ఎఫ్. బర్మాకు 66, థైలాండుకు 100, తాయిలాండ్‌కు 45 బోగీలను రవాణా చేసింది. ఇప్పుడు ఐ. సి. ఎఫ్. ఇంతవరకు జపాన్‌కు పలుకుబడియున్న మార్కెట్‌లో ప్రవేశించింది.

బాంబియా వాలుగు ఇంగ్లిష్ కోచీలకు, రెండు కబూస్ కోచీలకు ఆర్డరు ఇచ్చే విషయం బోగట్టా కోరింది. దేశంలోని అవసరాలకే లాభాలు కొరవగా ఉంటున్నప్పుడు కోచీలను ఉత్పత్తిచేసేవారు విదేశాలనుండి ఆర్డర్లను స్వీకరించటానికి పంకోచిస్తున్నట్లు ఐ. సి. ఎఫ్. ఇంజినీర్లు చెబుతున్నారు.

ఇప్పుడు ఐ. సి. ఎఫ్. ఉత్పాదన శక్తి మించి సంవత్సరానికి 650 కోచీలను తయారు చేస్తున్నది. 1973 నాటికి ఉత్పత్తిని సంవత్సరానికి 750 కి పెంచదలచారు. అంతేగాక గంటకు 160 కిలోమీటర్ల వేగానికి ఉపయోగించే కోచీలను ఉత్పత్తి చేయటానికి కూడా అలోచనలు ఉన్నాయి.

ప్రపంచంలోకల్లా రైలు పెట్టెలను ఉత్పత్తి చేసే పెద్ద కర్మాగారం ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలో స్థాపించబడింది. ఇల్ ఫ్యాక్టరీకి రు. 7—35 కోట్లు ఖర్చు అయింది. 1962 లో దీని ప్రక్కనే రు. 3.76 కోట్లతో ఫర్నిషింగ్ యూనిట్ ఏర్పాటు చేయబడింది. 19 1 సెప్టెంబరు ఆఖరు నకు 8334 రైలు ఉత్పత్తి అయినాయి. వీనిలో 6311 కి ఈ ఫ్యాక్టరీ ఫర్నిషింగ్ పూర్తి చేసింది. రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో సహా భారత రైల్వేలకు ఈ ఫ్యాక్టరీ కోచీలను నిర్మించింది. రెండవ రాజధాని ఎక్స్‌ప్రెస్‌కు కోచీలను నిర్మిస్తున్నది. అంతేగాక ఈ ఫ్యాక్టరీ పావుర, ముద్రాస్, బొంబాయి సబర్బన్ లక్షణులకు ఎలెక్ట్రిక్ యూనిట్లను తయారు చేస్తున్నది.

విజయవాడలో నాల్గవ ట్యూబెక్టమీ శిబిరం

541 ఆపరేషన్లు నిర్వహణ

విజయవాడ, అక్టోబరు 11: విజయవాడ మునిసిపల్ స్టేడియం ఇప్పుడు శాతవాహన కళాశాలకు ఇవ్వటానికి పురపాలకసంఘం తీర్మానించినందున, విజయవాడలో ట్యూబెక్టమీ శిబిరం నిర్వహించుకోవటానికి మరో భవనం లేదు కాబట్టి ప్రస్తుతానికి విజయవాడలో ట్యూబెక్టమీ శిబిరం నిర్వహించుకోడానికి వీలుండదని కృష్ణా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖల డిప్యూటీ అధికారి శ్రీ ఎస్. పి. ఎస్. కె. జానకిరామరాజు నిన్న ఇక్కడ ఆందోళన వ్యక్తం చేశారు.

ఆగస్టు 22వ ప్రారంభమై నెల పదిరోజులు నిర్వహింపబడిన ఈ ట్యూబెక్టమీ శిబిరం ఈ నెల మొదటి వారలో సమాప్తమైంది. ఈ సమాప్తం సమయంలో జరిగిన సభకు మున్సిపల్ చైర్మెన్ డాక్టర్ జి. పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించి ఈ శిబిరం నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ ప్రదర్శించిన తొట్లచెల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, విజయవాడ పురపాలక సంఘాలకు రజత కప్పులు బహూకరించారు. ఈ శిబిరంలో ఎక్కువ ట్యూబెక్టమీలు ప్రోత్సహించిన శ్రీయుతులు సి. హెచ్. జమలయ్య (పటమట), ఎస్. మాణిక్యాలరావు (పోరంకి) కుమారి కె. సత్యవతమ్మ (విజయవాడ) లకు ప్రత్యేక బహుమతులు అందజేశారు.

శ్రీ జానకిరామరాజు స్వాగతం పలికి విజయవాడలో ఈ శిబిరం నాలుగవదని, ఈ శిబిరంలో 541వ వాసెక్టమీలు నిర్వహించబడ్డాయని, కృష్ణాజిల్లాకు నిర్ణయించబడిన మొత్తం ట్యూబెక్టమీలలో ఇప్పటికి 50 శాతం పూర్తి అయిందని తెలియజేశారు.

ఈ నెల పది రోజుల శిబిర నిర్వహణ ఒక్కొక్కటేనుకూరు90లు చొప్పున మొత్తం 50వేల రూపాయలు ఖర్చుకాగలదు. అయినా ఆపరేషన్ చేయించుకున్నవారికి విశ్రాంతి, పోషక ఆహారం కోసం పరిశీలన ఖర్చు చేయటం అవసరమని ఆపరేషన్ చేయించుకున్న పేద కుటుంబాలవారు అభిప్రాయపడుతున్నారు.

---:o:---

పశ్చిమ గోదావరి గ్రిక్ పోటీలు

ఏలూరు, అక్టోబరు 11: పశ్చిమ గోదావరి జిల్లా గ్రిక్ స్పోర్ట్స్ సంఘ సమావేశం తాడేపల్లి గూడెంలో జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి కె. సుబ్రహ్మణ్యేశ్వరి అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి నివేదిక, ఆడిట్ రిపోర్టు అమోదింపబడిన అనంతరం ఈ సంవత్సరం గ్రిక్ స్పోర్ట్స్ పోటీలు నవంబరు నెలలో తణుకులో జరుపుటకు తీర్మానించారు. (స్వ.వి.)

తక్కువ ఆదాయం కలవారిలో కుటుంబ నియంత్రణపై మోజు

పశ్చిమ గోదావరిలో శిబిరాల నిర్వహణ

(స్వకీయ విలేఖరి)

ఏలూరు అక్టోబరు 11: గతకొన్ని సంవత్సరాలుగా, ప్రజారోగ్యశాఖవారు చేసిన ప్రచార ఫలితంగాగాని, దేశంలో అంతకంతకు ఆవరిస్తున్న ఆర్థిక సమస్యల వల్లనైనా లేనేమి పరిమిత కుటుంబాల ఆవశ్యకత, ధనికవర్గాలు మధ్యతరగతి వర్గాలలోనేగాక ప్రముఖక్రమంగా శ్రామికవర్గాల వల్లకూడా గుర్తింపబడటం ప్రారంభమైందనీ, వారు బహిరంగా తమకు తాము కుటుంబ నియంత్రణ చికిత్సకు ముందుకు వస్తున్నారని పశ్చిమగోదావరి జిల్లాలోని వివిధ కుటుంబ నియంత్రణ చికిత్సా శిబిరాల పరిశీలనవల్ల తెలుస్తున్నది.

జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజన్ జిల్లాలోని, కుటుంబ నియంత్రణ కేంద్రాలు యితర అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలించడానికి ఏలూరు పత్రికా ప్రతినిధులు పర్యటన ఏర్పాటు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖల అధికారి జి. నరసింహం, కుటుంబ నియంత్రణశాఖాధికారి శ్రీ కె. రమణబాబురావు ప్రచారసంబంధశాఖాధికారి శ్రీ ఆర్. సూర్యనారాయణ మూర్తి పత్రికా ప్రతినిధులు వెంటవుండి జిల్లాలోని వివిధ ప్రాంతాలలో జరుగుతున్న కుటుంబ నియంత్రణ శిబిరాలు, వైద్యశాలలు, హరిజన గృహనిర్మాణం కరువు నివారణ పనులు మొదలైనవి చూపించారు.

జిల్లాలో తొమ్మిది కేంద్రాలలో సెప్టెంబరులో ప్రత్యేకంగా, శిబిరాలు నడుపబడుతున్నాయి. నరసాపురం, పాలకొల్లు, భీమవరం, తణుకు, జంగారెడ్డిగూడెం, చింతలపూడి పోలవరం, అత్తిలి, ఏలూరులలో ఈకేంద్రాలు నిర్వహిస్తున్నారు. పత్రికా ప్రతినిధుల బృందం అత్తిలి, భీమవరం, తణుకు, జంగారెడ్డిగూడెం కేంద్రాలు సందర్శించారు.

అత్తిలి కేంద్రాన్ని డా: ఎస్. ఎస్. రావు రాజా నిర్వహిస్తున్నారు. రోగులకు వారితో వచ్చిన సహాయకులకు, భోజన వసతులు మొదలైనవి పంచాయితీ సమితివారు బాగా ఏర్పాటు చేశారు. డా: అనసూయాదేవి సహాయ వైద్యనిగా పని చేస్తున్నారు. ఈ శిబిరంలో నిర్మాణంపడిన 500 శస్త్రచికిత్సలను పూర్తి చేయడమేకాక నిర్ణీత సంఖ్యకు అధికమించి నందున త్వరలో మూసి వేస్తున్నారు. ఈ నెలలో జరుపబడే శిబిరాలలో చికిత్స పొందే స్త్రీలకు ప్రభుత్వం యిచ్చే రు. 15 పారితోషికంగాక, జిల్లా కలెక్టరు మరో రు 10 అదనంగా యిస్తున్నారు. గిరిజన స్త్రీలు, పురుషుల విషయంలో ఈ 10 అదనపు పారితోషికంగాక, స్త్రీలైతే ఒక చీర, పురుషులకు పంచెకూడా యిస్తున్నారు.

ఈ శిబిరంలో చికిత్స పొందిన స్త్రీలలో కొంతమంది తక్కువ మందిపిల్లలుండ వలసిన ఆవశ్యకత, తమకు తామే గుర్తించి భర్యాభర్తలుకూడబలుకుకొని, ఈ శిబిరంలో జరుగుచున్న అవకాశం వినియోగించుకొన్నారు. మరి కొందరు తమ అనారోగ్య కారణంగా ఉన్నంతకాలం చాలునని భావించి వచ్చామని అంటున్నారు. ఒకే పిల్లవాడుకలతల్లిని, ఆమె అప్పుడే ఎందుకు చికిత్స చేయించుకునేందుకు రావలసి వచ్చినదని ప్రశ్నించగా తనకనేక గర్భస్రావములు జరిగాయనీ ఆరోగ్యం పాడవటం వలన ఈలా చేసితినని అన్నారు.

చికిత్స చేయించుకో దల్చుకున్న స్త్రీలకు కేంద్రానికి తీసుకువచ్చే ప్రోత్సాహకులుగా పని చేసే వారిని ప్రత్యేకంగా ఇదివరలో శిబిరాలు జరిగినప్పుడు స్త్రీలకు చికిత్స పొందవలసినదిగా ఎంతో ప్రోత్సాహం యివ్వవలసి వచ్చేదనీ, యిప్పుడు శిబిరం ప్రారంభించిన సంగతి తెలియగానే స్త్రీలు తమంతతామే ముందుకు వస్తున్నారని అన్నారు.

భీమవరంశిబిరం డా. రామకృష్ణారావునే నిర్వహించబడుతోంది. యిప్పటికే 717 మందికి శస్త్ర చికిత్స చేశారు. వీరి నిర్ణీత సంఖ్య యింకా పూర్తి కాలేదు. గానీ, అంతకాలంలోనే పూర్తి చేయగలమని పై అధికారి అన్నారు. ముఖ్యంగా యీ శిబిరం నిర్వహణను పర్యక సంఘం వారు రు: 3000 —, బియ్యం మిల్లుల సంఘం వారు 50 బస్తాల బియ్యం, 20 నూనెలు, విస్సా కోడేరు, ఆకివీడు పంచాయితీ సమితులు తెరో రు 1500 —, భీమవరం లయన్స్‌క్లబ్ వారు రు 500 — లాంటి 100 సిట్టీ విలువగల నూనెసీసాలు విరాళం యిచ్చారు.

తణుకు శిబిరం, తణుకు తాలూకా ఆస్పత్రిలో ఆస్పత్రి వైద్యాధికారి డా: దేవేశ్వరరావు నిర్వహిస్తున్నారు. ఇక్కడ శిబిరంలో జరిగిన శస్త్ర చికిత్సల సంఖ్య 310 మాత్రమే. దానికి కారణం యితర చోట్ల సంవత్సరానికి ఒకటో, రెండు పర్యాయాలు శిబిరాలు నిర్వహించడం వల్ల, అని నిర్వహింపబడినప్పుడు ఎక్కువమంది చికిత్సకురావడం సహజమని, తమ ఆస్పత్రి వచ్చుటూ పని చేస్తుండి గనుక నెలకు 100 మొదలు 80 వరకు ప్రతినెలా చికిత్సలు జరుగుతూంటాయనీ, ఆ చికిత్సలకు, సెలవ రాలలో యిచ్చే ప్రోత్సాహ పారితోషికాలేమీ లేకపోయినా, నచ్చినంత వచ్చి చికిత్స చేయించుకుంటున్నారన్నారు. అధికారతనకు, ఒకే ఒక ప్రజారోగ్య కేంద్రం వారు సహాయం చేస్తున్నారనీ, యితర శిబిరాలకు మూడు వాలుగు కేంద్రాలవారు సహాయం చేస్తున్నారనీ అన్నారు. ఆస్పత్రిలోని లైటింగ్ మొదలైనవానిలో ఏ చిన్న సరుమత్తు వచ్చినా ప్రభుత్వ శాఖల ద్వారా బాగు చేయించుకునే పరికి నెలయా సంవత్సరాలు అవుతున్నాయనీ, పిల్లలకు వచ్చు సక్షదాత వ్యాధి చికిత్సయిద్దామంటే, ఉప్పు ఫ్రిజిడేరు పాడై పోయిందనీ, ఎన్నిసార్లుఅడిగినా దాని సరుమత్తు చేయడంగాని, క్రొత్తది కొనడం గాని జరుగడంలేదనీ, అభివృద్ధి పనులకు ఏ గ్రాంటు వచ్చినా, జిల్లా ఆస్పత్రులలో ఖర్చు కావడమేగాని, తాలూకా ఆస్పత్రులకు అభించడం లేదనీ, తెలియ వచ్చింది.

జంగారెడ్డిగూడెంలోకూడా శిబిరం ఆస్పత్రి అధికార్లచే నిర్వహింపబడుతోంది. శిబిరం నిమిత్తం ప్రత్యేకంగా పాకలువేశారు. మొత్తం 245 చికిత్సలు జరిగాయి. ఇక్కడి విశేషం చికిత్స చేయించు కున్నవారిలో 30 మంది గిరిజనులు, 10 మంది ముస్లిములు ఉన్నారు. యితర కేంద్రాలలో ముస్లిముల సంఖ్య తక్కువ అని చెప్పవచ్చు. మొత్తం మీద అన్ని శిబిరాలలోనూ చికిత్స చేయించుకున్నవారిలో నెలకు 100 — లకు తక్కువ ఆదాయం గల వర్గం కూడా అత్యధిక సంఖ్యాకులు నచ్చారు.

---:o:---

కర్నూలు జిల్లాలో పరిశ్రమలకు ప్రోత్సాహం

కర్నూలు, అక్టోబరు 11: జిల్లాలోగల పారిశ్రామిక వేత్తల సహకారానికి పరిశ్రమలశాఖ డైరెక్టరు శ్రీ లూథర్, జిల్లా కలెక్టరు, లఘుపరిశ్రమల మేనేజర్, పరిశ్రమలశాఖ జాయింట్ డైరెక్టరు, పరిశ్రమాభివృద్ధి సంస్థ టెక్నిక్ అధికారి, పరిశ్రమాభివృద్ధి డిప్యూటీ డైరెక్టరు శ్రీ జయచంద్రుడు, లఘుపరిశ్రమల డిప్యూటీ డైరెక్టరు శ్రీ పై. పి. ఆర్. రెడ్డిలు సమావేశానికి హాజరయినారు. కలెక్టరేట్‌లో జరిగిన సమావేశానికి 60 మంది పారిశ్రామికవేత్తలు హాజరయినారు.

పరిశ్రమల అభివృద్ధికి ప్రోత్సాహకాలు, కర్నూలు బ్లాకులు, కర్నూలు పట్టణంలను ఎన్నిక చేయడం జరిగింది జిల్లా కలెక్టరు శ్రీ డి. ఆర్. రావు చెప్పారు. వీటిని కేంద్ర సమితి పథకం క్రింద ఎన్నిక చేశారు.

జిల్లాలో పారిశ్రామిక వాడల కోసం రాయలసీమ అభివృద్ధి బోర్డువారు అయిదు లక్షలు కేటాయించారు.

కర్నూలు బ్లాకులో దిన్నెదేవరపాడు సమీపంలో 700 ఎకరాలు, కర్నూలు పట్టణ పారిశ్రామిక వాడలో ఛీప సంస్థలలో 15 ఎకరాలు, ప్రోత్సాహకాలు పాలకొల్లీక్ష్ణకా సంస్థ సమీపంలో 50 ఎకరాలు పారిశ్రామిక వాడ కోసం కేటాయించారు. మంచినీరు, విద్యుచ్ఛక్తి వంటి సౌకర్యాలు సమకూర్చడం జరుగుతుందని, అరు నెలల్లో పనులు ప్రారంభమవుతాయని చెప్పారు.

వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి తక్కువ వడ్డీపై దీర్ఘకాలిక ఋణాలు యివ్వడం, సబ్సిడీ యివ్వడం కేంద్ర విధానంగా పరిశ్రమల డైరెక్టరు శ్రీ లూథర్ చెప్పారు.

ప్రయోగాత్మక పారిశ్రామిక వాడలో భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ముందుగా డబ్బు యివ్వక పోయినా ఆలోనిలో నిటుకు భవనాల నిర్మాణానికి రెండు లక్షల చొప్పయలు యిస్తారని అన్నారు.

రాయలసీమ ప్రాంతంలో ప్రారంభించబడిన పరిశ్రమల పరిశీలన కోసం రాయలసీమ అభివృద్ధి బోర్డువారు రెండు లక్షల రూపాయలు కేటాయించారని అధికారి శ్రీ పై. పట్టాభి రామిరెడ్డి చెప్పారు. పరిశీలనానంతరం వారు 21 పరిశ్రమలను సిఫారసు చేశారన్నారు.

అసిస్టెంటు డైరెక్టరు శ్రీ మందర్ సింగ్ తమ కృతజ్ఞతాభివందనలు తెలియజేశారు. (స్వ.వి.)

---:o:---

ఏలూరులో వేద పండితులకు సత్కారం

ఏలూరు, అక్టోబరు 11: ఇటీవల స్థానిక వేద పాటశాల అధ్యాపక శ్రీ కప్పగంతుల సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షతన ఆంధ్ర వేద నిధి పరిషత్ పక్షాన 26వ మహాసభ ఇప్పుడు శంకరఘటంలో జరిగింది.

ప్రసిద్ధ వేద పండితులు శ్రీ కుప్పా ఆంజనేయశాస్త్రి, శ్రీ కుప్పా లక్ష్మణాధ్వర్యు, శ్రీ విష్ణుభొట్ల సుబ్రహ్మణ్య సుబ్రహ్మణ్య దీక్షిత ఘనాపాఠి ప్రభృతులు వేదమంత్ర ప్రాముఖ్యతను వివరించారు. పాటశాల అధ్యక్షులు శ్రీ ఈదర వెంకట్రావుగారు, కార్యదర్శులు శ్రీ భాగవతుల శర్మ, శ్రీ కొత్తపల్లి వెంకటకృష్ణ, సిద్ధాంతులు వివిధ ప్రాంతములనుండి 200 మంది పండితులకు ఆతిథ్యమిచ్చి సత్కరించారు. సులువురు స్థానిక ప్రముఖులు పాటశాలకు విరాళము నొసంగారు. శ్రీ ద్రోణంరాజు వెంకట సుబ్బారావు వార్షిక నివేదిక సమర్పించారు. (స్వ. వి.)

"భారతి నిరుక్తి" గ్రంథసమర్పణ

కార్పటినగరం, అక్టోబరు 11: జగద్గురువులు, కంచి కామకోటి పీఠాధిపతులు, శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీస్వామి, సవ్యశ్రీ చరణులు శ్రీ జయేంద్ర సరస్వతీస్వామివార్లకు, హరిసోదరులు (శోధన్ పెయింట్సు—లిమిటెడ్ విజయవాడ) తమచే రచింపబడిన "భారతినిరుక్తి" యను గ్రంథమును సమర్పించారు. "సహనమేవతపోతరమ్" అను వేదమాతృప్రమాణ స్వామివారికి హరిసోదరులు శ్రీ కుప్పా లక్ష్మీపతియులు, శ్రీ కుప్పా ఆంజనేయశాస్త్రి మొదలగు సులువురు పండితుల సమక్షంలో జరిగిన నివేదనంగా శ్రీ స్వామివారు సాదరముగ దిని గ్రహించిరి.

"సమానం వేదతం తరమ్" అనువాదము ప్రతిదేశములోను, ప్రతిగ్రామములోను, ప్రతి యింటను స్వీకరింపదగినదని అన్నారు. పిదప శ్రీస్వామివారు హరిసోదరులను (హరి వెంకట సుబ్బయ్య, చల్లా సత్యనారాయణార్థ్రు, హరి వెంకట కృష్ణమూర్తి, హరి సాంబశివార్థ్రు, హరి సుబ్రహ్మణ్యశర్మ, హరి లక్ష్మీనరసింహశర్మలను) విలువగల కాశ్మీరు శాలువలనిచ్చి సత్కరించారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన పనులకు యీ క్రింది సంతకముదారులే, సీల్డ్ టెండర్లు దాఖలు చేయ గోరబడుచున్నవి.

వరుస నెం.	పని వివరము	పని సుమారు విలువ	ఇ.ఎం.డి.
1.	చిత్తూరు జిల్లా, కలాగ్ యండరి కె.వి.ఎస్.ఎస్. వద్ద కేబుల్ డక్ట్స్ నిర్మించుట.	132 రు. 70,000	రు. 1,750

ఒక్కొక్క టెండరు డాక్యుమెంటుకు రు. 17—51 (రూపాయలు పదునేడు మరియు యాభై ఒక్క పైసలు మాత్రము) వంతున నగదురూపేణా లేక బాంకుమానా (తిరుగు జమరాదు) చీఫ్ అకౌంటెంటు, టి.ఎల్.సి., కడప, ఆఫీస్ ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీరు, టి.ఎల్.సి., కడప వారికి చెల్లించి పొందవచ్చును.

టెండర్లు ఆమ్ముటకు ఆఖరు తేదీ : 27—10—71.
టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేదీ : 30—10—71 (మ. 2 గం.)
టెండర్లు తెరువబడు తేదీ & వేళ : 30—10—1 (సా. 3 గం.)

పి. కృష్ణమూర్తి
సూపరింటెండింగ్ ఇంజనీరు,
టి.ఎల్.సి. సర్కిల్, కడప.

ఫోన్ : 221.
తంతి: TRALICON

నివేశన స్థలాల యాలం, నెల్లూరు

హైదరాబాదు ఎండోమెంట్సు డిపార్టుమెంటు కమీషనర్ గారి ఆజ్ఞప్రకారం నెం. C 5/74241/69 రు. తే. 3—9—70 ది ప్రకారం నెల్లూరు మూలాపేట శ్రీ వేణుగోపాలస్వామివారి తాలూకు నెల్లూరు టవున్‌లో కొత్త కాలువ దగ్గర యుండు యడ్లలరేవు (బిడ్డి దగ్గర ఆనుకొని దక్షిణమున యుండు ఖాళీ ప్రదేశములో తెలిపిన మాగాణి భూమి య 7—18 ట్లు — ప్లాట్లు చేసియున్న మేరకు 31—10—71 దిన ఉదయం 9—30 గంటలకు కర్నూలు ఎండోమెంట్సు డిపార్టుమెంటు డిప్యూటీ కమీషనర్‌గారి సమక్షములో సదరు ప్లాట్లు ఉండు ప్రదేశములో యాలం వేయుదురు. సదరు ప్లాట్లు (టంకురోడ్డు, కాలేజి స్ట్రీట్ హవున్‌పేటకు దగ్గర యున్నవి. సదరు ప్లాట్ల విస్తీర్ణం 30, 40, 50, 60, 70, 90 అంకణములు నుండి 120 అంకణములవరకు విస్తీర్ణము కలిగియుండును.

షరతులు

1. ప్రతి ప్లాటుయొక్క విస్తీర్ణము 30, 40, 50, 60, 70, 90 అంకణముల నుండి 120 అంకణముల వరకు కలిగి ఒక్కొక్క ప్లాటుక్రింద యాలం వేయబడును. (అంకణమనగా 72 చ. అడుగుల విస్తీర్ణము) యాలంవేయు అధికారికి ఎక్కువ పాట నరియైనదికాదని తోచిన యెడల అట్టి పాటను అంగీకరించక పోవుటకు అధికారమున్నది.
2. పాట పెట్టదలచుకొన్నవారు యాలం అధికారివద్ద ప్రతి ప్లాటుకి రూ. 2000 (రెండువేల రూపాయలు) డిపాజిటుచేసి పాటలో పాల్గొనవలయును.
3. పాట పాటదారుని డిపాజిటు తన్ను మిగిలిన పాటదార్లు (Unsuccessful bidders) యొక్క డిపాజిటు పాట అయిపోయిన తక్షణమే తిరిగి యిచ్చి వేయబడును.
4. పాటపాటదారు పాడిన మొత్తంలో నాలుగవ వంతు తక్షణమే చెల్లించి రశీదు పొందవలెను. అనగా డిపాజిట్టుతో నాలుగవ వంత కట్టవలెను. మిగత 3/4 వంతును ఈ క్రింద పేర్కొనబడినట్లు కమీషనర్‌గారి అమోదము వచ్చినదని తెలియజేసిన వారము రోజులలోగా దేవస్థానము ఆఫీసులో కటి రశీదు పొందవలెను.
5. అట్లు పాట తెగినతోనే పాటపాటదారు పైన పేర్కొన్న ప్రకారం పై వంతు కట్టని యెడల అతనిపాట కాలములో కట్టిన డిపాజిటు రూ. 2000/— దేవస్థానమునకు Forfeit చేయబడును. తిరిగి పాట పెట్టి ఆ పాటలో నష్టము వచ్చిన యెడల సదరు నష్టమును మొదట పాటపాటదారువద్దనుండి వసూలు చేయబడును.
6. కమీషనర్‌గారి పాట భాగము చేసినట్టి ఉత్తర్వును పాటదారులు న

హోంగార్డుల పోటీలలో విజయవాడకు ఛాంపియన్‌షిప్

ఆంధ్రప్రదేశ్ హోంగార్డుల సమావేశం సమాప్తం

విజయవాడ, అక్టోబరు 11 : ఇక్కడ ఆంధ్రప్రదేశ్ హోంగార్డుల ప్రదర్శకుల సమావేశం ఐదురోజులు జరిగిన నిమిత్తం హోంగార్డుల పోటీలతో విజయవాడ చాంపియన్‌షిప్‌ను గెలుచుకుంది. హైదరాబాదు, జనవాడ, తూర్పు గోదావరి, కర్నూలు, గుంటూరు, నెల్లూరు జిల్లాల హోంగార్డులు కూడా పోటీలలో పాల్గొన్నారు. ఈ సమావేశ నిర్వాహకులు హోంగార్డుల ఎస్. పి. శ్రీ డి. వి. నరసింహమూర్తి బహుమతి ప్రదానం చేశారు.

ఈ సమావేశ లోటులోను అగ్నిమాపకం సహాయం (ప్రథమచికిత్స), రవాణా ప్రదర్శన, వాలీబాల్, హాకీ, ఫుట్‌బాల్ మొదలైన అంశాలలో పోటీలు జరిగాయి.

నిన్న సాయంత్రం బహుమతి ప్రదానం అనంతరం విశిష్ట జిల్లాల చలాన వారు తమ తమ ప్రత్యేక నైపుణ్యాన్ని ప్రదర్శించి విన్యాసాలు చేశారు. చివరలో కాగడా ప్రదర్శనం జరిగింది. శ్రీ డి. వి. నరసింహమూర్తి ఎందరు సమర్పణ పోటీలలో గెలిచిన ప్రథమ, ద్వితీయుల వివరాలు: ప్రాథమిక చికిత్సలో శ్రీ జి. నాగభూషణరావు (విజయవాడ) ప్రథములు. శ్రీ మని అన్నారు.

600 మంది హోంగార్డులు పాల్గొన్న ఈ సమావేశంలో వస్త్రాలపై పోలీసు సూచిక ఉపయోగించడం శ్రీ కె. విజయరామారావు స్వాగతం పలికి, హోంగార్డు ఉద్యమచరిత్రను వివరించారు. హోంగార్డుల డి. సి. జి. శ్రీ బల్దాన కూడా ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. శ్రీమతి మనుమతి విజయరామారావు బహుమతి ప్రదానం చేశారు.

ఈ సమావేశ లోటులోను అగ్నిమాపకం సహాయం (ప్రథమచికిత్స), రవాణా ప్రదర్శన, వాలీబాల్, హాకీ, ఫుట్‌బాల్ మొదలైన అంశాలలో పోటీలు జరిగాయి.

నిన్న సాయంత్రం బహుమతి ప్రదానం అనంతరం విశిష్ట జిల్లాల చలాన వారు తమ తమ ప్రత్యేక నైపుణ్యాన్ని ప్రదర్శించి విన్యాసాలు చేశారు. చివరలో కాగడా ప్రదర్శనం జరిగింది. శ్రీ డి. వి. నరసింహమూర్తి ఎందరు సమర్పణ పోటీలలో గెలిచిన ప్రథమ, ద్వితీయుల వివరాలు: ప్రాథమిక చికిత్సలో శ్రీ జి. నాగభూషణరావు (విజయవాడ) ప్రథములు. శ్రీ

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

1974 లో శ్రీహరికోటనుంచి తొలి కృత్రిమ ఉపగ్రహం ప్రయోగం

డా॥ సారాభాయ్ వెల్లడి

సూళ్ళూరుపేట, అక్టోబర్ 9: శ్రీహరికోట నుంచి తొలి కృత్రిమ ఉపగ్రహాన్ని 1974లో ప్రయోగించటం జరుగుతుందని భారత అంతరిక్ష పరిశోధక సంస్థ అధ్యక్షులు డా॥ విక్రమ్ సారాభాయ్, ఈ మధ్యాహ్నం ఇక్కడ విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ వెల్లడించారు.

అంతరిక్షంలోకి రాకెట్లను ప్రయోగించటంలో చేసిన పరిశోధక రంగంలో చేసిన సమస్త సృష్టితోను, స్వదేశమైన యంత్రాంగంలోను పురోగమిస్తున్నామని ఆయన చెప్పారు.

ఇంకొక అరు నూరేళ్లలో 700 కిలో గ్రాముల బరువు గల రాకెట్‌ను విడుదల చేయగల స్థితిలో మనము వుంటామని ఆయన అన్నారు. ఈ రంగంలో ప్రయోగాల నిర్వహణకు ఇప్పటికే సహాయ సహకారాలను సమకూర్చినందుకు తాను వృతజ్ఞతనికానని చెపుతూ అయితే మన స్వదేశమైన నైపుణ్యంతోను, సాంకేతిక విజ్ఞానంతోను మనము అభివృద్ధిని సాధించగలిగితే అది మనకు గర్వ కారణమైన విషయం కాగలదన్నారు.

అంతరిక్ష సాంకేతిక విజ్ఞానాన్ని అభివృద్ధి పరచుకోవటం వల్ల పలు ప్రయోజనాలు వున్నాయనీ, ఒక దేశం నుంచి యింకొక దేశానికి సమాచారాన్ని అందచేయటానికి, వాతావరణ పరిస్థితులను పరిశీలించటానికి సముద్రగర్భంలో వున్న ఖనిజ సంపదను కనిపెట్టటంలో పరిశోధనలు నిర్వహించటానికి అంతరిక్ష విజ్ఞాన శాస్త్రం తోడ్పడుతుందని శ్రీ సారాభాయ్ వివరించారు.

(స్వ.వి.)

రాకెట్ కేంద్రం వర్ణన

సూళ్ళూరుపేట, అక్టోబరు 9: తూర్పు కోస్తాలో రాకెట్ ప్రయోగ కేంద్రం ఒకదానిని నెలకొల్పాలని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ నిర్ణయించింది. పశ్చిమకోస్తాలో తుంబాపద్ద యిప్పుడు ఉన్న రాకెట్ ప్రయోగ కేంద్రం, పెద్ద పరిమాణంగల రాకెట్లను కృత్రిమ ఉపగ్రహాలను ప్రయోగించటానికి అనువుగా లేదు. తుంబా పరిసరాలు అధిక జనసాంద్రతగల ప్రదేశాలు కావటమే ఇందుకు కారణమని చెప్పబడుతున్నది. తూర్పు కోస్తాలో వివిధ స్థలాలను పరిశీలించినతరువాత శ్రీహరి కోట ద్వీపాన్ని యిందుకు నిర్ణయించటం జరిగింది. ఈ ద్వీపానికి ఒక వైపున బంగాళాఖాతము, యింకొక వైపున పెద్ద సముద్రజలాలు పుతిలోల్ పడుతున్నాయి. ఈ ద్వీపపు డి.21కిలోమీటర్ల పొడవు సుమారు 8 కిలోమీటర్లు ఉన్నాయి. పశ్చిమగా ఆంధ్ర ప్రాంతం నరిని యీకాలువ్ చెట్టు విస్తారంగా కనిపిస్తాయి. మొత్తం మీద అక్కడ జనావాసం లేదని చెప్పవచ్చు. చుట్టుపట్ల సముద్ర జలాలలో చేపలుపట్టడం గూడా అంతగా కనిపించదు. రాకెట్ ప్రయోగాలకు సంబంధించిన వర్గలకు మొదటిగల సముద్రజలాల భద్రతను మనకూరు స్థాయి. సూళ్ళూరుపేట రైల్వేస్టేషనుకంటే శ్రీహరికోట సుమారు కోటిన్నర మందరాను—కిలకత్తా, బాతియరహదారి సూళ్ళూరుపేట గుండా పోతుంది. ఇది మదరాసుకు ఉత్తరంగా 79 కిలోమీటర్లు. నెల్లూరుకు దక్షిణంగా 94 కిలోమీటర్లు. దూరంలో వుంది. వాతావరణం మదరాసుకంగరం వాతావరణం మాదిరిగానే వుంటుంది.

శ్రీహరికోట ద్వీపము వాతావరణం చెత్తగాను చెమ్మగాను వుంటుంది. వైఖరుల ఋతువులవాలు, ఈశాన్య ఋతువులు రెండూ అక్కడ వర్షాన్నిస్తాయి.

మద్రాసులో పెలిఫోను, టెలిప్రింటరు సౌకర్యాలు కల్గి వుండటం గూడా శ్రీహరికోట విశిష్టతకు ఇంకో కారణం. జట్టాగే అంతర్జాతీయ సమాచారాలతోనేగాక ధాలు కల్గి వుండటమేగూడా వున్నాయి.

విజ్ఞాన శాస్త్ర సంబంధమైన సాంకేతిక సంబంధమైన కృత్రిమ ఉపగ్రహాలను పరంగానికి అనువైన ఆయతిగల ప్రదేశం శ్రీహరికోట ప్రాంతం. ఇటువంటి సౌకర్యం తుంబాలో లేదు. అక్కడ చుట్టు ప్రక్కల అంతా జనాకీర్ణమై వుంది. ఒక్క రాకెట్టునుగాని తేక బస్యాంగపు రాకెట్లను కాని పరీక్షించాలి అంటే ప్రమేయం చాలా విశాలంగావుండాలి. శ్రీహరికోట వద్ద ఇటువంటి సౌకర్యాలన్నీ వున్నాయి.

ఇప్పుడు శ్రీహరికోట దగ్గర ప్రయోగించిన రోహిణి రాకెట్‌ను తుంబాలోని విజ్ఞాన శాస్త్ర సాంకేతిక విజ్ఞాన కేంద్రంలో రూపొందించడం జరిగింది. ఇంతకంటే పెద్ద రాకెట్లను ప్రయోగించి పరీక్షించే టప్పుడు పెద్ద పెద్ద శకటాలు దాని ఆవాసి చెప్పే యంత్రాలు, టెలిమెట్రీ యంత్రాలు అవసరం అవుతాయి. మూడవ దశలో కృత్రిమ ఉపగ్రహప్రయోగం కొనసాగుతుంది. అందుకు అవసరమైన సౌకర్యాలన్నీ శ్రీహరి కోటలో సమకూర్చబడతాయి. 1973—74 నాటికి ఇవన్నీ కనులపూర్తి, అయి కృత్రిమ ఉపగ్రహప్రయోగానికి రంగం సిద్ధంచేయబడుతుంది.

ఇప్పుడు జరిగిన లోపాలు రాకెట్ పరీక్ష ఒక అద్భుతాన్ని ఆశించి జరుపబడింది. యాన స్థితి, రోల్ కంట్రోలు సిస్టము బాగా వున్నదీ లేనిది చూచి మదింపు చెయ్యడం ఆశక్యం.

ఈ రాకెట్‌లో వున్న సోలిడ్ లేక పరికర సామగ్రిలో సగం దాని బరువు 40 కిలో గ్రాములు. సోలిడ్ లేక పరికర సామగ్రి బరువు 15.6 కిలో గ్రాములు. ఈ రాకెట్‌లో మోటారు 3—63 సెకండ్లు వెలుగుతుంది. 15 కిలో మీటర్ల దూరము, 10 కిలో మీటర్ల ఎత్తు పోతుంది.

ఎస్. ఎం. ప్రభుచరన్ (హైదరాబాదు) ద్వితీయులు. అగ్నిమాపక కార్యక్రమంలో శ్రీ సి.హెచ్. నాగేశ్వరరావు (విజయవాడ) ప్రథములు. శ్రీ విఠలేరావు (హైదరాబాదు) ద్వితీయులు. రక్షణ కార్యక్రమంలో శ్రీ జి. శేషగిరిరావు (గుంటూరు) ప్రథములు. శ్రీ ఎం. గురుమూర్తి (విశాఖపట్టణం) ద్వితీయులు. వ్యాయామ శిక్షణలో శ్రీ డి. ఎబ్జిబర్ (కర్నూలు) ప్రథములు. శ్రీ జి. నాగభూషణం (విజయవాడ) ద్వితీయులు. స్క్వాడ్ డ్రిల్లులో శ్రీ బి. శామ్యూల్ (కర్నూలు) ప్రథములు. శ్రీ పి. సీతారామయ్య (కాకినాడ) ద్వితీయులు) రైఫిల్ షూటింగ్‌లో శ్రీ బి. నాగన్న (కర్నూలు) ప్రథములు. శ్రీ ఎస్.ఎం. రషీద్ అహమ్మద్ (విజయవాడ) ద్వితీయులు. హాకీలో శ్రీ ఎస్. ఎం. డి. ఇస్మాయిల్ (కర్నూలు) ప్రథములు. ఎం. గురుమూర్తి (విశాఖపట్టణం) ద్వితీయులు. సుటబాల్‌లో శ్రీ ఎం. గురుమూర్తి (విశాఖపట్టణం) ప్రథములు. వాలీబాల్ శ్రీ ఎస్. నరసాలు (విశాఖపట్టణం) ప్రథములు.

కాన్‌బెరా, అక్టోబరు 11 : భారత్, ఆస్ట్రేలియా దేశాంగశాఖల ఉన్నతాధికారులవార్షిక సమావేశం ఈనెల 19, 20 తేదీలలో ఢిల్లీలో జరుగనున్నదని ఇక్కడ ప్రకటించబడింది. ఆస్ట్రేలియా ప్రతినిధి వర్గానికి విదేశాంగ శాఖ కార్యదర్శి సర్ కేత్‌వాలర్ నాయకత్వం వహిస్తారు.

రాష్ట్రపతి కోసం విదేశీ కారు

పత్రికల వార్తలకు రాష్ట్రపతి భవన ప్రతినిధి ఖండన

న్యూఢిల్లీ, అక్టోబరు 11—రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఉపయోగార్థం విదేశాల నుండి బుల్లెట్ ప్రూఫ్ కారు దిగుమతి చేయబడుతున్నదని వచ్చిన వార్త అబద్ధమని రాష్ట్రపతిభవన్ ప్రతినిధి నిన్న సాయంత్రం అన్నారు.

కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను ఆయన ప్రస్తావించి, బహుశా లేనట్లే ఉండవచ్చు అని అన్నారు. ఇటువంటి వార్తలు ఆయన దృష్టికి రాలేదని అన్నారు. కొత్త కారులో ఏడు సీటులు వుండి కూర్చునేందుకు వీలున్నదనీ, ఒక డ్రైవర్ కూడా కూర్చునేందుకు వీలున్నదనీ, ఈ కారు ప్రభుత్వ అతిథిశాల అధీనంలో ఉంటుందనీ ఆయన అన్నారు.

ప్రస్తుతం విదేశ ప్రముఖుల కోసరం, తీసుకొంటున్నారు. ఉన్న కారు 1955 రకం కారు అనీ, ఇది ప్రస్తుత అవసరాలకు పనికి రాదనీ ప్రభుత్వం ఎంతో జాగ్రత్తగా ఆలోచించి జర్మనీ నుండి కొత్తకారును దిగుమతి చేసుకున్నట్లు ప్రభుత్వ ప్రతినిధి వివరించారు.

టర్కీలో 18 మంది విప్లవకారులకు ఉరిశిక్ష

ఇస్తాంబుల్, అక్టోబరు 11— టర్కీ ప్రభుత్వం 18 మంది విప్లవకారులకు ఉరిశిక్షలు విధించింది.

ఆమెరికా వివాదపదానికి చెందిన అధికారులను అపహరించడం, ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి కుట్ర చేయడం వంటి ఆరోపణలపై ఈ శిక్షలు విధించడం జరిగింది.

సైనిక న్యాయస్థానంలో తీర్పు చెప్పగానే ఈ విప్లవకారులు స్వతంత్ర టర్కీ చిరస్థాయి అగుగాక అని నినాదాలు చేస్తూ కోర్టు హాలు నుంచి బయటకు వచ్చారు. గట్టి సైనిక కాపలాతో వీరిని ఉరితీసే ప్రదేశానికి తీసుకు వెళ్లారు.

పర్యటనకు వెళ్ళకుండా రైల్వే బోర్డు అధ్యక్షునికి అవరోధం

ఉత్తరరైల్వే అధికారుల చర్య : ఆయన పెట్టె ఢిల్లీ శివార్ల స్టేషన్‌లో నిలిపివేత

న్యూఢిల్లీ, అక్టోబరు 11: రైల్వేబోర్డు అధ్యక్షుడు శ్రీ గంగూలీ ముందుగా నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం ఢిల్లీనుండి గుజరాత్‌కు బయలుదేరకుండా అధికారులు నిరోధించటంతో ఆయనకూడా రైల్వేమంత్రి శ్రీ హనుమంతయ్యకూ గం పిర్యాదు తీవ్రత పతాకస్థాయికి చేరుకున్నట్లు తేటతెల్లమైపోయింది.

రైల్వే బోర్డు అధ్యక్షుడు ప్రయాణం చేయవలసిన పుష్ప పెట్టెను యిక్కడికి మామూలుగా పిలిచే దూరంలో గల సరాయ్‌రోహిల్లా స్టేషన్‌లో లేబాక్ ఎక్స్‌ప్రెస్‌నుండి వేరు చేశారు. నిన్న అర్ధరాత్రి దాటక శ్రీ గంగూలీ ఆయన సతీమణి, ప్రయాణపు కార్యదర్శి, యితర సిబ్బంది కొందరు ఆ పెట్టెలోనే వున్నారు.

నిన్న సాయంత్రం శ్రీ గంగూలీ విలేకరులతో ప్రసంగిస్తూ ఇది రైల్వే శాఖలో అత్యున్నత అధికారికి (ఆయనకు) జరిగిన అతి పెద్ద అవమానం అని పేర్కొన్నారు. ఈ ఈ చర్యకు కారణం ఏమిటో తెలిసే వరకు పెట్టెనుండి బయటకు రామని ఆయన అన్నారు.

నిన్న రాత్రి రైల్వే మంత్రిత్వశాఖ ప్రతినిధి ప్రసంగిస్తూ శ్రీ గంగూలీ వున్న పెట్టెను ప్రధాన ప్లాట్‌ఫారం నుండి మూడవ ప్లాట్‌ఫారం మీదికి తరలించినట్లు తెలిపారు. రైల్వే మంత్రి తమ పర్యటనను రద్దు చేసుకొని ఢిల్లీ వచ్చాడనీ, విభేదాలు పరిష్కరించుకోవాలని కోరుతున్నారనీ, అందుచేత శ్రీ గంగూలీ పర్యటనకు వెళ్లకుండా నిరోధించటం కోసరం ఈ చర్య తీసుకోవలసి వచ్చిందనీ వివరించారు.

గంగూలీ వివరణ

ఈ సంఘటన వివరించి శ్రీ గంగూలీ విలేకరులతో, తాము ఢిల్లీలో పూర్తయిన రైల్వే మంత్రి ఆదేశాల మేరకు, ఆ ఆదేశం రైల్వే బోర్డు కార్యదర్శి ద్వారా తమకు అందిపుచ్చుకున్నట్లు పుండేదని అన్నారు. అయితే ఒక జూనియర్ అధికారి తమకు ఆదేశం అందజేయటం అసాధ్యం అని శ్రీ గంగూలీ అన్నారు.

"నేను యింటి నుంచి రైల్వే స్టేషన్‌కు బయలుదేరటానికి కొద్ది నిముషాలకు ముందు ఉత్తర రైల్వేనుండి ఎవరో నా ప్రయివేటు కార్యదర్శికి ఫోనుచేశారు. నేను స్టేషన్‌కు బయలుదేరకూడదని అవతలి వ్యక్తి నా కార్యదర్శికి చెప్పాడు. అయితే నేను కార్యక్రమం ప్రకారం స్టేషన్‌కు బయలుదేరాను. నేను స్టేషన్‌కు వెళ్లేటప్పటికి ఒక జూనియర్ అధికారి నన్ను కలుసుకుని ఒక కవరును చేతికి యిస్తూ పర్యటనకు బయలుదేరవలదని చెప్పాడు.

"స్టేటుఫారంలో అంతమంది ఎదుట ఒక జూనియర్ అధికారి నన్ను అవమానం చేసినందుకు నాకు ఎంతో కష్టం కలిగింది. అతడి మాటను వినిపించుకోకుండా నేను పెట్టెలో ఎక్కాను అని శ్రీ గంగూలీ అన్నారు.

కొంతమంది తమ పై ఆరోపణ చేస్తున్నట్లుగా తాము యితరులను పీడించే గుణం కలవారము కామని ఆయన అన్నారు. అయితే యిట్లా రైల్వే శాఖ అత్యున్నతాధికారిని బహిరంగంగా అవమానం చేయటం తాము సహింపజాలమని అన్నారు.

ఆ తరువాత ఏమవుతోందో తమకు తెలియదని శ్రీ గంగూలీ అన్నారు. బహుశా తమ పెట్టెను ఎక్కడికో తీసుకు పెడతారేమోనని తాము అనుకుంటున్నామనీ అందుచేత పెట్టెకు కాపలా ఏర్పాటు చేయవలసిందిగా రైల్వే రక్షక శాఖ ప్రధాన అధికారిని కోరామనీ శ్రీ గంగూలీ వివరించారు.

తమ నివాస గృహం వద్ద గల పిల్లలకు రక్షణ ఏర్పాట్లు చేయవలసిందిగా కూడా తాము రక్షక అధికారిని కోరామని శ్రీ గంగూలీ చెబుతూ పగటి పూట తప్ప బయటకు వెళ్ళవద్దని పిల్లలకు చెప్పామని అన్నారు.

అక్టోబరు 4 ఏ తేదీన తాము రైల్వే మంత్రిని కలుసుకున్నామనీ, అయితే యిట్టి అవమానం చేయదలుచుకున్నట్లు తమకు ఊహామాత్రంగా నైనా తెలియదని అన్నారు.

—:o:—

హిందూస్తాన్ లీవర్ లిమిటెడ్ శనివారంనాడు మద్రాస్‌లో కొత్త వాషింగ్ సబ్బు "రిన్"ను మార్కెట్‌లో విడుదల చేశారు. ఈ చిత్రంలో ఎడమనుంచి కుడికి బ్రాంచి సేల్సు మేనేజరు శ్రీ టి. రాజమణి, పిరియా సేల్సుమేనేజరు శ్రీ ఫ్రెడ్ అల్‌బర్క్యు, శ్రీ బి. మహా (బ్రాంచి మేనేజరు) వున్నారు.

హిందూస్తాన్ లీవర్‌వారి కొత్తరకం బట్టల సబ్బు: మద్రాసు మార్కెట్‌లో 'రిన్' విడుదల

మద్రాస్, అక్టోబరు 10: వినియోగదార్ల వస్త్రాల ఉత్పత్తిలో ప్రఖ్యాతమైన హిందూస్తాన్ లీవర్ కొత్తరకం బట్టల సబ్బు రిన్‌ను నిన్నటి నుంచి మద్రాస్ నగరంలో విక్రయించడం ప్రారంభించింది. అనేక సంవత్సరాల పరిశోధనల తరువాత ఈ సబ్బులు ఉతుకుటకు ఉపయోగించే సబ్బు రిన్ రూపొందించబడింది.

ఈ సందర్భాన ఏర్పాటు అయిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో బ్రాంచి మేనేజరు శ్రీ బి. మహా, మార్కెటింగ్ మేనేజరు శ్రీ జె. జి. ఎల్, విలియమ్సు, ఇతర వాషింగ్ సబ్బులకు రిన్‌కు వున్న తేడాను, రిన్‌లో ప్రయోజనాలను వివరించారు.

వాడకం వస్త్రాలను తళుకు చేయడమే పరమలక్ష్యంగా పెట్టుకున్న హిందూస్తాన్ లీవర్ అనేక సంవత్సరాలుగా అనేక వస్త్రాలను విక్రయిస్తూ డాల్డా, సన్‌లైట్ లక్సు టాయిలెట్, విం లాంటి నాణ్యమైన వస్త్రాలను సమకూర్చి కీర్తి పొందింది.

ఇప్పుడు హిందూస్తాన్ లీవర్ మద్రాసు నగరంలో కొత్తరకం సబ్బు రిన్‌ను ప్రవేశపెట్టింది.

హిందూస్తాన్ లీవర్ ఇంతవరకు వనస్పతి సబ్బును సమకూర్చుతూ వస్తూంది గనుక సబ్బుల ఉత్పత్తికి అవసరమైన తైలాలకోసం పెరిగి పోయినందున గిరాకీని తట్టుకోలేకుండా వుంది. నాణ్యమైన వాషింగ్‌సబ్బుల కొరతగా వుంది. సంవత్సరానికి 7 లక్షల టన్నుల వాషింగ్ సబ్బులు ఉత్పత్తి అవుతున్నాయి. దీనికి 3 లక్షల టన్నుల వైతాలు అవసరం. రిన్ ద్వారా గానీ వాడకం తగ్గి అంతమందికు ఎంతకు సూరేలు విడుదల అవుతాయి. అంతేగాక, మామూలు సబ్బులకు వాడే క్రొవ్వుల దిగుమతి తప్ప అమూల్యమైన విదేశీ ద్రవ్యం కలిసి వస్తుంది.

ఒక్క వస్త్రపు తప్ప రిన్ ఉత్పత్తికి అన్ని దేశంలో లభ్యమయ్యే వస్తువులే వినియోగిస్తున్నారు. ఆ ఒక్క వస్తువు కూడా త్వరలో దేశంలోనే లభ్యం కావచ్చును.

రిన్ రోజువారీ ఉతుకుటకు ఉద్దేశించబడింది. మామూలు సబ్బులకంటే అనేకవిధంగా ప్రశస్తమైనది. రిన్‌తో 50 శాతం బట్టలను ఎక్కువగా ఉతకవచ్చు.

పశ్చిమ బెంగాలూరు, హైదరాబాద్‌లలో విడుదల చేసి మార్కెట్‌ను పరిశీలించిన అనంతరం సబ్బులు మద్రాస్‌లో రిన్ విక్రయానికి పంపబడింది. ఈ సబ్బులు ఇతర చోట్లకు కూడా మద్రాస్‌లో కూడా ప్రజాదరణ పొందగా లభించగలదని ఆశించబడుతోంది.

పాపులర్ మూవీస్ బ్రాంచిలలో ఆగస్టు 16 నుండి నవంబరు 30 వరకు శోధుకొని ఉచితంగా బహుమతి కూపన్ కూడా పొందండి. డ్రా: 1972 జనవరి 2.న తీయబడును.



ఆరోగ్యంగా వుండేందుకు మార్గదర్శకులు
డా. రాయ్ (Govt Regd)
సెక్స్ స్పెషలిస్ట్
(గవర్నరు సిఫారసినిచ్చినవారు) సంధ్య 6 నుండు వేళలు: ఉ.8-1, సా.4-9.30
రాయ్ మెడికల్ హాల్
అలంకార్ టాకీస్ ఎదుట, విజయవాడ-3

అక్టోబరు 15 విడుదల
మేనకా (ఎ.సి.) – విజయవాడ
సత్య గౌరి – కాకినాడ
ప్రజలకోసం ప్రజలే నిర్మించిన ప్రజాచిత్రం!
శృంగార సముద్రములో తేలియాడండి!
THE FILM THAT MADE PEOPLE CRAZY ALL OVER INDIA DURING 1971 INTERNATIONAL FILM FESTIVAL

బస్తీ ప్రేమ రహస్యాలు
(పెద్దలకు మాత్రమే)
మద్రాసు, హైదరాబాద్ మరియు బెంగుళూరులో రికార్డు కలెక్షన్లు
మద్రాసులో మొదటి 33 రోజులకు రు. 3,88,426—34 లు.
మీరు తప్పక చూడవలసిన చిత్రం!
22-10-71 నుండి
చిత్రాలయ – వైజాగ్
జయశ్రీ – రాజమండ్రి
గుడ్విన్ ఏజన్సీస్, మద్రాసు రిలీజ్
-SUVARNV

ఆస్ట్రియాలో ఎన్నికలు: అధికారపార్టీకి మెజారిటీ

వియన్నా, అక్టోబరు 11: ఆస్ట్రియాలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో అధికార పక్షమైన సోషలిస్టు పార్టీకి పూర్తి మెజారిటీ స్థానాలు లభించాయి.

ఈ పార్టీకి బ్రూనో క్రీస్కీ అధ్యక్షుడు. ఆస్ట్రియాకు ఛాన్సలర్ కూడా ఈయనే.

పొగాకు పండించే వ్యవసాయదారులందరికీ ముఖ్యమైనవార్త



4/12 (186)

కరోనా
మీకు సమర్పించే
దీపావళి
కానుక!
అకర్షణీయమైన క్రొత్త రకాలలో
అందమైన పాదరక్షలు

టాప్‌స్టైల్-ఉత్తమ పురుషులకు సైజులు 6-10 రు.15.95*
మహారాజా ఓల్క్స్ పురుషులకు సైజులు 6-10 రు.20.95*
రాణి (27) స్త్రీలకు సైజులు 3-7 రు.15.95*
ఫెమినా-సాధువు స్త్రీలకు సైజులు 2-7 రు.6.95*
ఒమేగా పురుషులకు సైజులు 6-10 రు.32.95*
చెకెర్ పురుషులకు సైజులు 6-10 రు.29.95*
పార్టీ ఆర్/యస్ బాలురకు సైజులు 11-1½ రు.16.95* సైజులు 6-10 రు.15.95*
పార్టీ బార్ ఆర్/యస్ బాలికలకు సైజులు 11-1½ రు.16.95* సైజులు 6-10 రు.15.95*

మీకు దగ్గరలో నున్న
కరోనా షాపులో
ఈ క్రొత్త రకాలను చూడండి
* వన్నులు అదనం
కరోనా పాదరక్షలు
AIYARS-CS.220 TL